
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఉష్ణోగ్రత (అంచనా)

25-4-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	41	27
తెనాలి	39	27
నరసరావుపేట	41	25
బాపట్ల	37	28
రెంటచింతల	42	26



మోదీ పర్యటనతో.. పోలీసుల అలర్ట్

- కొత్త వ్యక్తుల కదలికలపై కన్ను
- ఆరు వేల మందితో భద్రతా చర్యలు
- రంగంలోకి కేంద్ర నిఘా, హోంశాఖ వర్గాలు
- హోటళ్లు, లాడ్జీలు, అతిథి గృహాలపై నిఘా.. తనిఖీలు
- కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకంతో మరింత అప్రమత్తం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమరావతి పర్యటన వచ్చే శుక్రవారం సమీపిస్తోంది. పోలీసుశాఖ అప్రమత్తమైంది. కొత్త వ్యక్తుల కదలికలపై కన్నేయడంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా హోటళ్లు, లాడ్జీలు, అతిథి గృహాలపై నిఘాతో పాటు తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. భారీగా జనం సమీకరణ నేపథ్యంలో ఆరు వేల మందితో పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర నిఘా, హోంశాఖ, గూఢాచార వర్గాలు కూడా రంగంలోకి దిగాయి. సభ జరిగే ప్రాంతంపై పోలీసు వర్గాలు డేగ కన్ను వేసి పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర బలగాలు ప్రధాని సభ జరిగే ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్నాయి. ప్రధాని సభ, రోడ్ షో మార్గాలన్నింటిపైన నిఘా వర్గాలు కన్నేశాయి. ప్రధాని కార్యాలయంతో పాటు కేంద్ర హోం శాఖలోని ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితులను ఆరా తీస్తూ పోలీస్ ఉన్నతాధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తున్నారు.

గుంటూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి ప్రాంతంలో మే 2న జరగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. కానిస్టేబుల్ స్థాయి నుంచి కేంద్ర హోం శాఖ వరకు అన్ని విభాగాల అధికారులు ఎవరిస్థాయిలో వారు రంగంలోకి దిగారు. జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర నిఘా వర్గాలతో పాటు కౌంటర్ ఇంటెలిజెన్స్ వర్గాలు పూర్తిగా అప్రమత్తమయ్యాయి. రాజధాని ప్రాంతంతో పాటు జిల్లా కేంద్రమైన గుంటూరు పరిధిలోని హోటళ్లు, లాడ్జీలు, అతిథి గృహాల్లో పోలీసులు ఇప్పటికే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లపై కూడా నిఘా వేశారు. అనుమానాస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తుల కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ఇప్పటికే లాడ్జీలు, హోటళ్ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసిన పోలీసులు కొత్త వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆయా వ్యక్తులకు సంబంధించి ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు కార్డులు తీసుకుని గదులు కేటాయించాలని ఆదేశించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు కూడా చేపట్టారు. ఇంతకు ముందు మోదీ సభకు ఐదు వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రణాళిక రూపొందించారు. అయితే పహల్గామ్ ఉగ్రదాడితో అదనపు బలగాలను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మరో వెయ్యి మంది సిబ్బందిని అదనంగా నియమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం ఆరు వేల మంది పోలీస్ బలగాలతో పీఎం సభకు ఆరంచెల భద్రత ఏర్పాటు చేయనున్నారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద గతంలో జరిగిన మోదీ సభలో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఈ సారి అలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు ఇప్పటి నుంచే పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

రోడ్ షో మార్గంలో డాగ్, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

మోదీ రోడ్‌షో మార్గంలో పోలీస్ బలగాలు నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నాయి. డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు కల్వర్టులు, చప్టాలు, రోడ్‌మార్జిన్లలో, పొలాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు రాజధాని ప్రాంతంపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. డ్రోన్ కెమేరాలతో ఆయా ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనిస్తున్నారు. సీసీ కెమేరాల ద్వారా ఆ ప్రాంతంలోని పరిస్థితులను గమనిస్తున్నారు. పార్కింగ్ ప్రదేశాలు, సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలపై కూడా నిఘా కొనసాగిస్తున్నారు.



వేదిక ప్రదేశంలో తనిఖీలు చేస్తున్న డాగ్ స్క్వాడ్ టీం

రాజధానిలోనే ఉన్నతాధికారుల మకాం

ప్రధాని పర్యటన నేపథ్యంలో అవాంచనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీస్ ఉన్నతాధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పోలీస్ ఉన్నతాధికారులు రాజధాని ప్రాంతంలోనే మకాం వేసి రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది దిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు.



సమావేశంలో వైసీపీ నేతలు అప్పిరెడ్డి, అంబటి, ఏసురత్నం, కార్పొరేటర్లు

మేయర్ ఎన్నికల్లో.. పాల్గొనాలా.. వద్దా?

- వైసీపీ నేతల సమావేశంలో చర్చ
- పోటీ పెట్టకుంటే పరువు పోతుందన్న అంబటి
- ఓడిపోయినా పరువు పోతుందిగా అన్న కార్పొరేటర్లు
- బహిష్కరించటమే ఉత్తమమన్న మరో సీనియర్ నేత
- మరోసారి సమావేశమై నిర్ణయిద్దామన్న ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

గుంటూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి.. ఇటీవల మేయర్ తన పదవికి రాజీనామా.. ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్న కార్పొరేటర్లు.. ఈ పరిణామాలతో గుంటూరులో వైసీపీ నేతల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. వైసీపీ మేయర్ కావటి మనోహర్‌నాయుడు అవిశ్వాసం ప్రవేశపెట్టక ముందే ఓటమి భయంతో రాజీనామా చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేసేందుకు ఈ నెల 28న ఎన్నిక నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో పాల్గొన కూడదని తొలుత నిర్ణయించుకున్నప్పటికీ గురువారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ భేటీ పేరుతో జిల్లా కార్యాలయంలో కార్పొరేటర్లతో నేతలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, నగర పార్టీ అధ్యక్షురాలు నూరిఫాతిమా, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణలు హాజరయ్యారు. మేయర్ ఎన్నిక నేపథ్యంలో కిం కర్తవ్యం ఏమిటనే అంశంపై చర్చించారు. గెలిచే అవకాశం లేకున్నా పోటీ నుంచి తప్పుకుంటే అధినేత జగన్ నుంచి అక్షింతలు పడతాయనే భయంతో పోటీలో పాల్గొనాలనే ఆలోచనతో నేతలు ఈ సమావేశం నిర్వహించారని సమాచారం. పోటీలో పాల్గొనని పక్షంలో పార్టీ పరువు పోతుందని అంబటి రాంబాబు కార్పొరేటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు తెలిసింది. గెలిచినా, ఓడినా పోటీలో పాల్గొనాల్సిన ధర్మం ఉందని ఆయన అన్నట్లు తెలిసింది. అయితే కార్పొరేటర్లలో ఎక్కువ మంది ఈ విషయంలో సానుకూలత వ్యక్తం చేయలేదని సమాచారం. అవిశ్వాసాన్ని ఎదుర్కొనే బలం వైసీపీకి ఉందని, ఇప్పుడు పరిస్థితి అది కాదని తమ వాదనను సమర్థించుకున్నట్లు తెలిసింది. కొత్త మేయర్ ఎన్నికకు ఒక్క ఓటు మెజార్టీ ఉన్నా గెలుపొందనున్నందున కూటమి విజయాన్ని అడ్డుకోలేమని అంబటికి కార్పొరేటర్లు వివరించినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో పాల్గొని పరువు పోగొట్టుకోవటం ఎందుకని కార్పొరేటర్లు ప్రశ్నించినట్లు తెలిసింది. వైసీపీ పక్షాన ఉన్న 27 మంది హాజరై అనుకూలంగా ఓటు వేసినా పార్టీ తరఫున పోటీలో నిలిపే అభ్యర్థి గెలిచే అవకాశాల్లేవన్నట్లు తెలిసింది. వీరి వాదనను మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి కూడా సమర్థించినట్లు సమాచారం. ఇటువంటి పరిస్థితుల్లో హుందాగా ఎన్నికలను బహిష్కరించడమే మంచిదని ఆయన తన అభిప్రాయంగా చెప్పినట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి రెండు రోజుల్లో సమావేశమై ఒక నిర్ణయాన్ని తీసుకుందామని చెప్పినట్లు సమాచారం. అయితే ఆయన కూడా సమావేశానికి హాజరై ఓడినా సరే పోటీలో నిలవాలనే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

టుబాకో బోర్డు చట్టంలో సవరణలు
- గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర వాణిజ్య శాఖ

8


ఆనందం అధికం
- ఆలయాల్లో నాయీ బ్రాహ్మణులకు వేతనాల పెంపు
- ఏకంగా రూ.25 వేలు చేసిన ప్రభుత్వం

ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు 90 శాతం పూర్తి : మంత్రి నారాయణ

6

నా రేటే.. సపరేటు

- విజిలెన్స్‌లో వితండ వాదన
- ఎవర్నీ వదిలేది లేదన్న రీతిలో దోపిడీ
- అడిగినంత ఇవ్వకుంటే రూ.90 లక్షలు ఫైన్
- వేస్తామని మైనింగ్ వ్యాపారికి హెచ్చరిక



గుంటూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గుంటూరు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోని కొందరు అధికారుల తీరు వివాదాస్పదమవుతోంది. ఇచ్చేదాని కన్నా ఎక్కువ కావాలని పట్టు పడుతుండటంతో వివాదం తలెత్తుతుంది. అడిగినంత ఇవ్వకుంటే ఇబ్బందులు పడతారని హెచ్చరిస్తూ కొందరు అధికారులు దోపిడీకి తెర తీస్తున్నారు. ఇసుక.. రేషన్ బియ్యం.. ఇలా వ్యాపారం ఏదైనా తమను కలవాల్సిందే అని తెగేసి చెబుతున్నారు. ఇవన్నీ జిల్లా అధికారికి తెలుసో.. లేదో.. కానీ మొత్తానికి పరిస్థితి మాత్రం చేయి దాటిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజిలెన్స్‌లోకి వచ్చిన అధికారులు కొందరు కొన్నిరోజులు బాగానే ఉన్నా ఆ తర్వాత వ్యాపారాలను పిలిపించి రహస్యంగా మాట్లాడటం మొదలెట్టారు.

రూ.90 లక్షలు.. గుండె గుభేలు

ఆరోపణల నేపథ్యంలో ఈ మధ్య ఓ మైనింగ్ వ్యాపారిని కలిసిన అధికారులు గుండె గుభేలుమనే మాట చెప్పారు. దారికి రాకుంటే రూ.90 లక్షలు ఫైన్ రాస్తామని చెప్పడంతో ఆ వ్యాపారి ఒణికిపోయాడు. చేసేది లేక అడిగినంత ముట్టజెప్పినట్లు సమాచారం. ఇలాంటి ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఏ పార్టీ అయినా డోంట్‌కేర్

విజిలెన్స్‌లోని ఒకరిద్దరు అధికారులు పార్టీలతో పనిలేకుండా మామూళ్ల కోసం ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెలకు రూ.50 వేలు ఇస్తే ఇప్పుడు రూ.లక్ష వరకు ఇవ్వాలని రేట్లు పెంచటం జరిగింది. చేసేది లేక అడిగినంత ఇస్తున్నా ఓ అధికారి సపరేటుగా కలవాలని ఒత్తిడి చేస్తున్నాడని వ్యాపారులు కొందరు ఆరోపిస్తున్నారు. వ్యాపారాలు ఎవరు ఎక్కడ వరకు చేయాలో హద్దులు కూడా ఆయనే నిర్ణయిస్తున్నారని చెబుతున్నారు. కొందరు అధికారుల నుంచి ఫోన్ వస్తుంటేనే గుండెలు ఆగినంత పని అవుతోందని వాపోతున్నారు. పల్నాడు, డెల్టాలోని ఇసుక రేవుల్లో మొదట కొద్దిగా హడావుడి చేశారు. ఆ తర్వాత కథ మొత్తం కంచికి వెళ్లింది.

అప్పుడలా.. ఇప్పుడిలా...

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించిన వారికే విజిలెన్స్‌లో పోస్టులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ అధికారి ప్రస్తుత ముఖ్యమంత్రి గురించి బహిరంగంగానే నోరు పారేసుకున్నాడని కొందరు టీడీపీ నేతలు చెబుతున్నారు. ఈ అధికారి వైసీపీ హయాంలో కూడా కీలకమైన పోస్టు లోనే ఉన్నట్లు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు అదే అధికారి విజిలెన్స్‌లోకి వచ్చారంటున్నారు. మొత్తంమీద కొందరు విజిలెన్స్ అధికారుల వ్యవహార శైలి ఎవర్నీ ఖాతరు చేయని పరిస్థితిలో ఉన్నట్లు బహిర్గతం అవుతుంది.

దూరవిద్యలో.. అరకొరే

- నిరాశాజనకంగా పదిలో ఉత్తీర్ణత
- ఐదో స్థానంలో నిలిచిన పల్నాడు జిల్లా
- తీసికట్టుగా గుంటూరు, బాపట్ల ఫలితాలు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిన గుంటూరు జిల్లా దూర విద్యలో మాత్రం నిరాశాజనకమైన ఫలితాలు మూటగట్టుకుంది. గుంటూరు జిల్లాతో పాటు బాపట్ల జిల్లాల్లో కూడా నిరాశాజనకమైన ఫలితాలు నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలో మాత్రం కొంత మెరుగుగా ఉంది. పదో తరగతి దూర విద్య పరీక్షకు గుంటూరు జిల్లా నుంచి 939 మంది హాజరు కాగా వారిలో 55 మంది మాత్రమే(5.86 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో జిల్లా 22వ స్థానంలో నిలిచింది. ఇక పల్నాడు జిల్లా నుంచి 1077 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 567 మంది(52.65 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో పల్నాడు జిల్లా ఐదో స్థానం లో నిలిచింది. బాపట్ల జిల్లా నుంచి 749 మంది పరీక్షలకు హాజరుకాగా 179 మంది (23.90 శాతం) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థానం 14గా నమోదైంది.

ఇంటర్ ఫలితాల్లో..

దూరవిద్య ఇంటర్‌కు సంబంధించి గుంటూరు జిల్లా నుంచి 2180 మంది పరీక్షకు హాజరుకాగా వారిలో 1218 మంది(56.51 శాతం) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ఎనిమిదో స్థానంలో నిలిచింది బాపట్ల జిల్లా నుంచి 1766 మంది పరీక్షలకు హాజరుకాగా 1028(58.21 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ఆరో స్థానంలో నిలిచింది ఇక పల్నాడు జిల్లా నుంచి 1996 మంది పరీక్షకు హాజరుకాగా 1128 మంది(56.21 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతలో జిల్లాస్థానం ఏడుగా నమోదైంది.



6

విద్యార్థులు మృతిచెందిన బావి

ప్రాణం తీసిన ఈత సరదా!

- నేల బావిలో దిగి ఇద్దరు విద్యార్థుల మృతి
- మృతుకి కారణం ఈత రాకపోవడమే అంటున్న స్థానికులు
- మాచవరం మండలం కొత్తపాలెంలో విషాద ఛాయలు



ప్రాణం తీసిన ఈత సరదా

నేల బావిలో దిగి ఇద్దరు విద్యార్థుల మృతి



పప్పుల ఏసురాజు(ఫైల్ ఫొటో)
వేమవరపు జశ్వంత్(ఫైల్ ఫొటో)

మాచవరం, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు ఇవ్వడంతో ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు నేల బావిలో మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపాలెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు, మాచవరం పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపాలెం గ్రామానికి చెందిన పప్పుల ఏసురాజు(16), వేమవరపు జశ్వంత్(9) వేసవి సెలవులు ఇవ్వడంతో ఉదయం మాచవరం, కొత్తపాలెం గ్రామాల మధ్య ఉన్న హసన్ నేల బావిలో ఈతకు వెళ్లారు. ఇద్దరూ బావిలో దూకగా.. వచ్చీరాని ఈతతో ఊపిరాడక ఇద్దరు విద్యార్థులు బావిలో మునిగి మృతి చెందారు. ఈ సమయంలో ఎవరూ వారిని గమనించలేదు. మధ్యాహ్నం యామర్తి అశోక్ అనే వ్యక్తి ఈత కొట్టేందుకు బావిలో దూకగా అతడి కాళ్లకు వారిద్దరి మృతదేహాలు తగిలాయి. అతను భయపడి ఒక్కసారి పైకి వచ్చి చూడగా బావి ఒడ్డున సైకిల్, దుస్తులు ఉండడం గమనించాడు. దీంతో వెంటనే అశోక్ స్థానికులకు సమాచారం చేరవేశాడు. అప్పటికే ఏసురాజు, జశ్వంత్ తల్లిదండ్రులు ఉదయం వెళ్లిన పిల్లలు ఇంత వరకు తిరిగి రాలేదంటూ గ్రామంలో వెతుకులాడుతున్నారు. బావిలో ఎవరో పిల్లలు చనిపో యారన్న విషయం తెలుసుకున్న తల్లిదండ్రుల హుటాహుటిన బావి వద్దకు వచ్చి ఒడ్డు మీద ఉన్న సైకిల్, దుస్తులను గమనించి అవి తమ పిల్లలవేనని గుర్తించారు. ఈ ఘటనను పోలీసుల దృష్టికి తీసుకు వెళ్లగా.. ఈతగాళ్ల సాయంతో ఇద్దరు విద్యార్థుల మృతదేహాలను బయటకు తీశారు. వెంటనే తల్లిదండ్రులు మృతదేహాలపై పడి బోరున విలపి స్తున్న ఘటన కంటతడి పెట్టించింది. ఏసురాజు ఒక్కగా నొక్క కొడుకు కావడంతో ఆ తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణనాతీతం. ఏసురాజు ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేక పోయాడు. జశ్వంత్ 5వ తరగతిలో చేరాల్సి ఉంది. ఇద్దరూ ఎస్సీ విద్యార్థులు కావడంతో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. దాచేపల్లి సీఐ భాస్కరరావు, ఎస్ఐ పాపారావు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. గురజాల ప్రభుత్వ వైద్యాధికారి కొత్తపాలెం గ్రామానికి చేరుకొని మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు.

ఎమ్మెల్యే యరపతినేని దిగ్భ్రాంతి

కొత్తపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొప్పుల ఏసురాజు, వేమవరపు జశ్వంత్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి సంతాపం తెలిపారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం, పార్టీ పరంగా తన వంతు సహాయ సహకాలు అందిస్తానని యరపతినేని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

హత్య కేసులో జీవిత ఖైదు

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిని నరికి హతమార్చినట్లు నేరం రుజువు కావడంతో నిందితుడు, బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వేమవరం గ్రామానికి చెందిన వాడితే నాగేశ్వరరావు నాయక్‌కు జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయ అధికారి నేతి సత్యశ్రీ గురువారం తీర్పు వెలువరించారు. హతుడు షేక్ ఖాదర్ బాబా(32), నిందితుడు నాగేశ్వరావు నాయక్ ఇద్దరిదీ ఒకే ఊరు. ఖాదర్ బాబా చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలో చికెన్ షాపు నిర్వహిస్తూ జీవిస్తుంటాడు. మురికిపూడికి చెందిన ఓ మహిళతో అతను సన్నిహితంగా ఉంటున్నాడు. సదరు మహిళతో నిందితుడు నాగేశ్వరరావునాయక్ కూడా గతంలో సన్నిహితంగా మెలిగాడు. ఖాదర్ బాబాతో పరిచయమైన తర్వాత నాగేశ్వరరావునాయక్‌ను ఆ మహిళ దూరం పెట్టింది. దీంతో ఆగ్రహించిన నాగేశ్వరరావు 2019 జూలై 23న రాత్రి చికెన్ షాప్‌లో నిద్రిస్తున్న ఖాదర్ బాబాను కత్తితో మెడపై నరికి హతమార్చాడు. మృతుడి భార్య షేక్ షాహిన పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో.. కోర్టు నిందితుడికి శిక్ష, జరిమాన విధిస్తూ.. తీర్పునిచ్చింది. ప్రాసిక్యూషన్ ఏపీపీ దేశిరెడ్డి మల్లారెడ్డి నిర్వహించారు.



ఉద్యోగావకాశాలు

➾ తెనాలిలోని ప్రముఖ బార్ అండ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సప్లయర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజన వసతి సౌకర్యం కలదు. వయస్సు.21 - 45 సం. సెల్.8555041459
AJG-210629

➾ Wanted Female Tele callers, Ql: Any Degree (Salary 15K), No Age Limit. Vaidya Education Services, 8790115559, 7416790367.
MA-238

➾ 7 HILLS PHARMACY మందుల షాపులో పనిచేయుటకు 2 సం॥ల అనుభవం గల బాయ్స్ / గర్ల్స్ కావలెను. జీతం : 20,000/- సంప్ర॥ 94909 06811, 83408 87519.
AJG-210680

రియల్ ఎస్టేట్

➾ శ్రీకృష్ణ బృందావనం! ఫార్మ్‌హౌస్ లాండ్ గుంటూరు నుండి బోయపాలెం మీదుగా కొండవీడు 25 కి.మీ. పర్యటక ప్రాంతం సమీపంలో @ సెంటు - (1Lac) లక్ష రూపాయలు, 14 సెంట్లు, 10 సెంట్లు బిట్స్ కలవు. తోట మీ ఉన్నది, పక్కా రిజిస్ట్రేషన్. సంప్ర॥ 9381449563.
AJG-210728

PLOT FOR SALE

➾ చిలకలూరిపేట to గుంటూరు హైవేలో గణపవరం బ్రిడ్జి దగ్గర 132 మె., 167 పొడవు గల 50 సెంట్ల స్థలం అమ్మకానికి కలదు. ల్యాండ్ కన్వర్షన్ కూడా అయినది. సంప్ర॥ 81796 59495.
AJG-210676

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➾ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235061

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 98852 71281
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 91103 23914
ప్రత్తిపాడు - 63004 34285
సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- అడుగడుగునా బోర్లు - జలాలు లాగేస్తున్న మొక్కజొన్న, జొన్న పైర్లు - సాధారణ మోటార్ల స్థానంలో సబ్ మెర్సిబుల్స్



భూగర్భ జలాలతో మొక్కజొన్న పైరుకు నీరు (ఇన్‌సెట్‌లో) జలాలు అడుగంటడంతో మోటార్లను భూమి లోపలికి ఏర్పాటు చేసిన దృశ్యం

వేమూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. ప్రధానంగా జొన్న, మొక్కజొన్న పైర్లకు ఆరుతడులు పెట్టేందుకు రైతులు పూర్తిగా బోర్లు వేసి వాటి ద్వారా భూగర్భ జలాలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. వేసవి వచ్చే సరికి భూగర్భ జలాలు అడుగండడం వల్ల సాధారణ మోటార్ల స్థానంలో సబ్ మెర్సిబుల్స్ ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో 60 అడుగుల లోతులో ఉండే నీరు ప్రస్తుతం 100 అడుగుల లోతుకు చేరుకుంది. సాధారణ పంపులు వేసినా ఉపయోగంలేని పరిస్థితి ఏర్పడింది. మోటార్లు లేకుండా మంచినీటిని తోడుకునే పరిస్థితి కనబడటం లేదు. చేతి పంపులు తలను కూడా 10 అడుగుల లోతులో వేయాల్సి వస్తోంది. పంట భూముల్లో మోటార్లను కూడా కొంతమేర గోతులు తీసి వాటిలో మోటార్లను అమరిస్తేనే నీటిని లాగగలుగుతున్నాయి. జొన్న, మొక్కజొన్న పైర్లను నియోజకవర్గ ప్రాంతంలో విస్తృతంగా వేయడం వల్ల ఆ పైర్లకు ఆరుతడులు ఎక్కువగా పెట్టాల్సి రావడం వల్ల భూగర్భ జలాల అడుగంటుతున్నాయి. జొన్న, మొక్కజొన్న పైర్లు జలాలను ఎక్కువగా లాగేస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో మినుము, పెసర పైర్లు మాత్రమే రైతులు వేసేవాళ్లు. బంగారు తీగ, ఇతర తెగుళ్ల వల్ల ఆ పైర్లను పూర్తిగా వదిలేశారు. మాగాణి భూములు 72,773 ఎకరాలు సాగులో ఉండగా 44,168 ఎకరాల్లో జొన్న, మొక్కజొన్న పైర్లు వేశారు. ఈ రెండు పైర్లు నియోజకవర్గంలోని 89 గ్రామాల పరిధిలో రైతులు వేయడం వల్ల ప్రతి గ్రామంలోనూ భూగర్భ జలాలు తగ్గిపోతున్న పరిస్థితులు సంతరించుకున్నాయి. వేసవి ప్రారంభంలోనే మంచినీటి సమస్య ఏర్పడితే మరో పది రోజులు గడిచాక నీటి సమస్య మరింత జఠిలం అవుతుందని గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. జొన్న, మొక్కజొన్న పైర్లు వేయడం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో గ్రామాల్లో మంచినీరు దొరకక పూర్తిగా మంచినీటి పథకాల ద్వారా వచ్చే కుళాయి నీటిపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల్లో అవగాహన కల్పించి జొన్న, మొక్కజొన్న పైర్లతో సమానమైన ఆదాయం లభించే పైర్లు వేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సూచిస్తున్నారు.

ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లు 90 శాతం పూర్తి : మంత్రి నారాయణ



పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

తుళ్లూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు 90 శాతం పూర్తయినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. అమరావతిలో మే 2వ తేదీన జరగనున్న ప్రధాని సభ ఏర్పాట్లను గురువారం మంత్రి నారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం 34 వేల ఎకరాలను భూ సమీకరణకు ఇచ్చిన రైతులను ప్రధాని సభ సందర్భంగా గౌరవించే ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలిచ్చారని మంత్రి వెల్లడించారు. ఇందుకోసం 30 మంది రైతులను ఎంపిక చేసే పనిలో అధికారులు వున్నారని తెలిపారు. సభకు వచ్చే జనం కోసం 11 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. అయితే, ఆ సంఖ్యను ఇంకా పెంచాలని సీఎం చంద్రబాబు సూచించారని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధాని సభకు 5 లక్షలు మంది ప్రజలు వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అమరావతిలో ఉండాలనేది సీఎం సంకల్పం అన్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు ఉన్నా, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉంటే అది అమరావతికే తలమానికమన్నారు. అప్పట్లో హైదరాబాద్‌లో ఒక ఎయిర్ పోర్టు ఉంది. చంద్రబాబు నాయుడు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణం చేయటంతో హైదరాబాద్ అభివృద్ధి శరవేంగా జరిగిందని మంత్రి వివరించారు. ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో ప్రధాని సభకు వచ్చే వారికి చల్లదనం, ఊరటనిచ్చేందేకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రధాని రాజధాని అమరావతి పనుల శంకుస్థాన పైలాన్ ఆవిష్కరించేందుకు అధికారులు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, సభ ఏర్పాట్ల ఇన్‌చార్జి వీరప్యాండన్, సీఆర్డీఏ చీఫ్ ఇంజనీర్ ధనుంజయ ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వలసకూలీ మృతి



బెల్లంకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై వలస కూలీ మృతిచెందిన ఘటన మండలంలోని వన్నాయపాలెం గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో భద్రాచలం జిల్లా కొత్తగూడెం గ్రామానికి చెందిన కేతావత్ రవినాయక్(32) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రవినాయక్ గత ఐదు రోజుల నుంచి వన్నాయపాలెంలో నూతన విద్యుత్ లైన్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు వచ్చాడు. కేంద్ర ప్రభుత్వం నూతన్ లైన్‌లను ఏర్పాటులో భాగంగా రవినాయక్ విద్యుత్ స్తంభంపై విద్యుత్ వైరును చుడుతున్నాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తి వీధి లైట్ల మెయిన్‌ను ఆన్ చేయటంతో విద్యుత్ షాక్‌కు గురై స్తంభం పైనుంచి కిందపడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కొడుకులు ఉన్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

29 నుంచే యథావిధిగా ఏఎన్‌యూ పీజీ పరీక్షలు

పెదకాకాని, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించే పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యథావిధిగా ఈ నెల 29 తేదీ నుంచి జరుగుతాయని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద్ గురువారం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ తేదీలలో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. 29 వ తేదీన జరగబోతున్న పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. అయితే, ఇటీవల సామాజిక మాధ్యమాలలో, పలు సోషల్ మీడియా వేదికలపై వస్తున్న అసత్య సర్క్యులర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ వేడుకలు

లాంఫాం(తాడికొండ) ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైమండ్ జూబ్లీ వేడుకలు ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ శారదా విజయలక్ష్మీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1964 సంవత్సరంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించి 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ వేడుకలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథులుగా గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని తెలిపారు.

మానవ మేధకు గుర్తింపు..

ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్ ఆచార్య కె.రామ్మోహన్‌రావు

పెదకాకాని, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మానవ మేధకు గుర్తింపు ప్రపంచ మేధోసంపత్తి దినోత్సవం అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య కె.రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. గురువారం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, రాష్ట్ర ప్రభుత్వం ఇన్నోవేషన్ విభాగం, ఉన్నత విద్యా మండలి, ఆచార్య నాగార్జున విద్యాలయం 'రూసా' సంయుక్తంగా ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచాన్ని అన్ని రంగాల్లో తమ మేధో సంపత్తితో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారతీయులు.. స్వదేశంలో ఎంతవరకు తమ మేధస్సును దేశ అభివృద్ధికి ఉపయోగిస్తున్నారని ఎవరికి వారు ప్రశ్నించుకోవాలన్నారు. ప్రజలు, అధ్యాపకులు, విద్యార్థులు తమ మేధస్సుతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని, నూతన ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలు, విద్యా కేంద్రాలు, విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లోనిఅంతర్గతంగా ఉన్న మంచి ఆలోచనలు, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఏప్రిల్ 26 వ తేదీన ప్రపంచ మేధో సంపత్తి దినోత్సవం సందర్భంగా తమ తమ విద్యా కేంద్రాలలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏఎన్‌యూ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనాత్మక దృష్టితో విద్యాభ్యాసం సాగించాలని సూచించారు. ఈ సదస్సుకు ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి సభాధ్యక్షులుగా, ఆచార్య ఎం.మురళీమోహన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం పాల్గొన్నారు. ఈ సదస్సుకు కీలక ఉపన్యాసకులుగా నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కు చెందిన డాక్టర్ బీజాయ్ కుమార్ సాహు, ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్, ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, ఎం.అజిత్, ఆచార్య జి.చెన్నారెడ్డి, ఆచార్య డీవీ హర్షవర్ధన్‌రెడ్డి, ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపల్ డాక్టర్ డి.అనిల్‌కుమార్, రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల అధ్యాపకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.



ప్రసంగిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య కె రామ్మోహనరావు

పాలీసెట్ హాల్ టికెట్లు విడుదల

అమరావతి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 30న నిర్వహించనున్న పాలీసెట్ హాల్ టికెట్లు విడుదల చేసినట్టు సాంకేతిక విద్యా శాఖ, శిక్షణ బోర్డు గురువారం తెలిపింది. విద్యార్థులు ఏపీ పాలీసెట్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఓ ప్రకటనలో పేర్కొంది. హాల్ టికెట్లు కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలని, పోస్టు లేదా ఇతర ఆఫ్ లైన్ మార్గాల్లో పంపబోమని స్పష్టం చేసింది. విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.

రైతు ఉత్పత్తి సంఘాల ప్రోత్సాహానికి కమిటీలు

అమరావతి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాల్ని సమర్థంగా అమలు చేయడానికి, రాష్ట్రంలో 10 వేల రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో రాష్ట్ర స్థాయిలో సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీల ఏర్పాటుకు సవరించిన మార్గదర్శకాలతో ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో నాబార్డు అధికారులు సభ్య కార్యదర్శులుగా ఉండే రాష్ట్ర కమిటీకి వ్యవసాయశాఖ డైరెక్టర్, జిల్లా కమిటీకి జిల్లా వ్యవసాయ అధికారి సభ్య కార్యదర్శులుగా వ్యవహరిస్తారని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో సమానంగా చూడాలని తెలిపింది. ఎఫ్‌పీవోలకు ఎరువుల సరఫరా, ఎఫ్‌పీవోల ఉత్పత్తులకు మార్కెటింగ్, విలువ జోడింపునకు మౌలిక సదుపాయలు కల్పించనున్నట్టు పేర్కొంది.

జూనియర్ కాలేజీల్లో గెస్ట్ ఫ్యాకల్టీలు కొనసాగింపు

అమరావతి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్న 957 మందిని కొనసాగించేందుకు అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 28 వరకు వారు కొనసాగుతారని తెలిపారు. మొత్తం ఏడాదిలో ఒక నెల 8 రోజులు బ్రేక్ ఉంటుందన్నారు.



పోటీల్లో బండలాగుతున్న ఎడ్లు

సబ్ జూనియర్ విజేతగా మద్దిరాల ఎడ్లు

వినుకొండటౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మదమంచిపాటి వీరాంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఆరు రోజుల నుంచి హోరాహోరీగా సాగుతున్నాయి. బుధవారం రాత్రి జరిగిన సబ్ జూనియర్స్ విభాగం పోటీల్లో ప్రకాశం జిల్లా నాగోలుపాడు మండలం మద్దిరాలకు చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి ఎడ్లు 4,788.9 అడుగులు లాగి మొదటి బహుమతి, హైదరబాదుకు చెందిన ప్రగతి రిసార్ట్స్ ప్రీతిక రామకృష్ణ ఎడ్లు 4,775 అడుగులు లాగి ద్వితీయ స్థానం, కృష్ణాజిల్లా పెనమలూరు తాలూకా పెద్ద పులిపాకకు చెందిన గరికపాటి శ్రీధర్‌కు చెందిన ఎడ్లు 4,250 అడుగులు లాగి తృతీయ స్థానం, కృష్ణాజిల్లా మల్లవల్లికి చెందిన అక్కినేని ముకుల్ సత్యచౌదరి ఎడ్లు 3,750అడుగులు లాగి 4వ స్థానం కైవసం చేసుకున్నాయి. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం రూపెనగుంట్ల వీఎస్‌పీ హాస్పిటల్‌కు చెందిన ఎడ్లు 3,501 అడుగులు లాగి 5వ స్థానం, కృష్ణాజిల్లా ఆలవారిపాలేనికి చెందిన మేక రామకృష్ణ, బొంతు లోకేష్, బసివిరెడ్డికి చెందిన ఎడ్లు 3,500 అడుగులు లాగి 6వ స్థానం, ప్రకాశం జిల్లా కంభం మండలం లాయర్ కృష్ణకు చెందిన ఎడ్లు 3,314 అడుగులు లాగి 7వ స్థానం, గుంటూరు జిల్లా లింగాయపాలెం ఎల్లం సాంబశివరావు ఎడ్లు 3,283అడుగులు లాగి 8వ స్థానం, కృష్ణా జిల్లా కంకిపాడు మండలం ప్రొద్దుటూరుకు చెందిన కట్టుగోలు రవీంద్రాఎడ్డికి చెందిన ఎడ్లు 3,205 అడుగులు లాగి 9వ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన ఎడ్ల యజమానులకు బోడెపూడి వెంకటేశ్వర్లు, కట్టా కోటయ్య, నలబోతు రామకోటేశ్వరరావు, నరసయ్య, నలబోతు కోటేశ్వరరావు, సూరాబత్తిని హనుమంతరావు, మద్దిరెడ్డి కేశవరెడ్డి, గుంటూరు ఆంజనేయులు, వజ్జా హనుమంతరావు, గుండాల శాంతయ్య, తులవ శ్రీనివాస్, సల్లూరి రామారావులు నగదు బహుమతులు ప్రదానం చేశారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం గురువారం నాటికి 514.60 అడుగులు ఉంది. ఇది 139.61 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 1350, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

1,18,944 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 1,12,028 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,18,944 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 51,104 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			తేజ	10000	13500
334	9500	13000	షార్క్-1	10000	12000
నంబరు.5	10000	12500	బ్యాడిగి 355	10000	13000
273	10000	12400	సింజెంటా		
341	10000	13000	బ్యాడిగి 5531	--	--
4884	10000	11300	దేవనూరుడీలక్స్	10000	12400
సూపర్10	10000	12600	ఆర్మూరు	9800	11000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			తాలుకాయలు	4500	6500





నేటి కౌన్సిల్ సమావేశం వాయిదా

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): శుక్రవారం జరగాల్సిన గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ సమావేశం పరిపాలన కారణాల రీత్యా వాయిదా వేసినట్లు నగరపాలక సంస్థ కౌన్సిల్ సెక్రటరీ బి.శ్రీనివాస రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి సమావేశం తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి



ఏపీఆర్‌వైఎస్ఎస్ సీఈవో రామారావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్న సిబ్బందికి 12 నెలలుగా వేతనాలు విడుదల చేయకపోవడంతో అయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వెలుగురి రాధాకృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక గోరంట్లలోని రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయం ఎదుట గురువారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యను పరిష్కరించాలన్నారు. పెన్షన్, పీఏసీఎస్ఐ సౌకర్యం కల్పించి ఎస్ఆర్ పాలసీ అమలుచేయాలని కోరారు. మహిళా కార్మికులకు పనిగంటల విధానం అమలు చేయాలన్నారు. అనంతరం ఆ సంస్థ సీఈవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎం రమేష్‌బాబు, వరప్రసాదు, రాహేల్‌రావు, సీమోను, జేపీ స్వామి, సుధాదేవి, రావుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డుని పునరుద్ధరించాలి

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ సంక్షేమబోర్డుని పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు అరండల్‌పేట, కార్మికశాఖ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్(డీసీఎల్) గాయత్రిదేవికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మరణించిన, ప్రమాదాలు జరిగిన వారిని ఆదుకునే అవకాశం లేకుండాపోయిందని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 6వేల క్లైమ్‌లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బాబురావు, కోటేశ్వరరావు సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

వైద్య పరీక్షలకు వచ్చే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

● ఎస్టీయూ నాయకుల విజ్ఞప్తి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ప్రిఫరెన్షియల్ కేటగిరీలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు బీ పెద బాబు, డీకే సుబ్బారెడ్డి కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఒకు వినతిపత్రం అందజేశారు. బదిలీలు కోరుకునే ప్రిఫరెన్షియల్ కేటగిరి ఉపాధ్యాయులు వైద్య పరీక్షలకు వచ్చినప్పుడు ఫీజులు తీసుకోరాదని సూచించారు. మెడికల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు వచ్చే దివ్యాంగ ఉపాధ్యాయులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

డీఎస్సీకి ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలి

● మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): డీఎస్సీ పరీక్షకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే పోస్టులు సాధించడం సాధ్యమేనని మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. గురువారం బ్రాడీపేటలోని కాంపిటీటివ్ సక్సెస్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జీకే మెథడాలజీ తదితర సబ్జెక్టులపై పట్టు సాధించాలని పాత ప్రశ్నపత్రాలను విశ్లేషించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి ఎస్ రామన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ హర్షణీయం

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు అందుబాటులో కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించటం అభినందనీయమని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం గుజ్జనగుండ్ల వాకింగ్‌ట్రాక్ గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని భాష్యం రామకృష్ణ, ప్రముఖ వైద్యులు నిమ్మల శేషయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కంప్యూటర్ కేంద్రం నిర్వాహకులు నళినీకాంత్, నిపుణులు అంకమ్మరావు, కృష్ణ ప్రసాద్, శిక్షణా కేంద్రం బాధ్యులు పి.సాంబశివరావు, స్థానిక నాయకులు బి.ముత్యాలరావు, షేక్ ఖాశిం వలి, షేక్ బాషా పాల్గొన్నారు.

ముగిసిన జాబ్‌మేళా

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గురువారం ముగిసింది. ఈ జాబ్‌మేళాలో 300మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలలో 120మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు తెలిపారు.

కశ్మీర్‌లో ఉగ్రదాడిపై నిరసన



ర్యాలీలో పాల్గొన్న ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్, లాఫింగ్ క్లబ్ సభ్యులు



నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని గురువారం ఎల్ఐసీ ఉద్యోగులు, అధికారులు నిరసించారు. అరండల్‌పేటలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి జే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కశ్మీర్‌లో ఉగ్రదాడి ఘటన బాధాకరమన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆర్‌వీ సుబ్బారావు, జి.కిషోర్‌కుమార్, టి.శ్రీనివాసరావు, ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి సురేష్, ఆర్.విజయరాఘవ, డి.ఉమామహేశ్వరరావు, పి.శ్రీదేవి, డి. సుమ, ఏ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన మౌనదీక్ష

గుంటూరు: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తూ జనసేనపార్టీ నాయకులు గురువారం మౌనదీక్ష చేపట్టారు. స్థానిక అమరావతి రోడ్డులోని జనసేన పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో అడపా మాణిక్యాలరావు, కటకంశెట్టి విజయలక్ష్మి, అలివేలు, మధులాల్, జెట్టి బాబు, అశోక్, కె.సంజీవ్, రంజిత్, కృష్ణ, టి.కిషోర్, బత్తుల ప్రభుకుమార్, నవీన్, డి.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ర్యాలీ

గుంటూరు(లీగల్): కశ్మీర్‌లో ఉగ్రమూకల దాడికి నిరసనగా, మృతుల కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తూ గురువారం గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యంగలశెట్టి శివసూర్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్లకోట్లు ధరించి ర్యాలీ చేపట్టారు. బార్ అసోసియేషన్ కార్యాలయం నుంచి నగరంపాలెం వీధుల గుండా తరిగి గుర్రం జాషువా విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో ఉపాధ్యక్షుడు చింత రామకోటిరెడ్డి కార్యదర్శి ఎం శ్రీనివాసరావు ఇతర కార్యవర్గ సభ్యులు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో..

గుంటూరు(తూర్పు): కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ, మృతులకు సంతాపం తెలుపుతూ ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్, లాఫింగ్ క్లబ్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి లక్ష్మీపురం వరకు ర్యాలీ చేశారు. దాడిలో చనిపోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించారు. ర్యాలీలో షేక్ లాల్‌వజీర్, డాక్టర్ కల్పన, గాయత్రి, రమాదేవి, సుల్తానా, యామిని, డాక్టర్ శ్రీనివాసరావు, కొడాలి రాగిణీ, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తాం

● మహిళా నేతల సమావేశంలో ఎమ్మెల్యే మాధవి



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మహిళా నాయకత్వాన్ని పెంచి, వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా నేతలతో ఎమ్మెల్యే గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు సమయంలో రోడ్డెక్కి మహిళాశక్తికి తిరుగులేదని నిరుపించారన్నారు. అదేవిధంగా గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల భారీ మెజారిటీలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వం తమదన్నారు. కార్యక్రమంలో మానం పద్మశ్రీ, తేలుకుట్ల హనుమాయమ్మ, అడకా పద్మావతి, శ్రీవల్లి, దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి, లాం నవమి, గంటా మౌళిక, మునగ నూకాలమ్మ, నాగ జయంతి, బత్తుల రమణ, శివలీల, పంచుమర్తి కల్పన, బెజవాడ రమ్య, బొంతు శివ జ్యోతి, మీనాక్షి, నంది సరస్వతి, నేపాక పద్మ, గుర్రం మల్లేశ్వరి, పానకాల వెంకట మహాలక్ష్మి, ములక సత్యవాణిరెడ్డి, జీవని, కూరాకుల శోభారాణి, రోజా, సుజాత, సయ్యద్ కరిమున్, జమునా, నాగురా, శంశున్, పగడాల బాలకోటమ్మ, ప్రమీల, వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.

రూ.24.58 లక్షల చెక్కుల పంపిణీ

పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24,58,895 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాధవి గురువారం పంపిణీ చేశారు. వివిధ రకాల చికిత్సలు పొందిన వారికి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు. చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.

రూ.3.70 కోట్ల పనులకు శంకుస్థాపన

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తూర్పు నియోజకవర్గంలో గురువారం రూ.3.70 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శ్రీకారం చుట్టారు. జీజీహెచ్ నుంచి ఉమెన్స్ కాలేజీ వరకు ప్రహరి నిర్మాణానికి రూ.1.06 కోట్లతో శంకుస్థాపన చేశారు. అనంతరం, శ్రీనివాస్‌కాలనీలో రూ.1.10 కోట్లు, బాలాజీ నగర్, యాదవ బజార్ ప్రాంతాల్లో రూ.39.50 లక్షలు, మంగళదాస్‌నగర్‌లో రూ.37 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. పేదల ఆరోగ్యానికి సంజీవనిగా ఉన్న గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి రూపురేఖలు మారుస్తున్నామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా 24 గంటలపాటు అందుబాటులో ఉంటామన్నారు.

అంజుమన్ విద్యార్థులకు అభినందనలు

పది పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే నశీర్ అభినందించారు. గురువుల అంకితభావం, విద్యార్థుల్లో పట్టుదల ఉంటే ఫలితాలు ఉత్తమంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాహినాబేగం, సైదా, జహిద్, డాక్టర్ అన్వర్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ బాషి, షౌకత్, మౌలానా రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, షేక్ సజీల

అధికారులు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాని పర్యవేక్షించాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో తాగునీటి సరఫరాలో ఇంజనీరింగ్ అధికారులు శ్రద్ధ చూపాలని, వార్డులవారీగా డిఈఈలు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాని పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఆయన మద్దిరాల కాలనీ, బసవతారకనగర్, ఆర్టీసి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి, తాగునీటి సరఫరా, అభివృద్ధి, పారిశుధ్య పనులను తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మద్దిరాల కాలనీలో సమగ్రంగా తాగునీటి సరఫరా జరిగేలా వారం రోజుల్లో డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్లపై వాల్వ్‌లు ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం సుద్దపల్లి డొంకలోని జీఎంసీ ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ని పరిశీలించి ప్లాంట్ రన్నింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈఈని ఆదేశించారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈఈ నాగభూషణం, ఎస్ఎస్ ఐజాక్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.



బోరింగ్ పంపును పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

మలేరియా నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మలేరియా నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే విజయలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్రతి శుక్రవారం ప్రజలు డ్రైడేగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రావణ్‌బాబు, డాక్టర్ ఈ అన్నపూర్ణ, డాక్టర్ రోహిణి రత్నశ్రీ, సుబ్బనారాయణం, డాక్టర్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్లు మోదేపల్లి రవీంద్రబాబు, రామ్మోహన్‌రావు తదితరులు

పది ఫలితాల్లో సాయి ఆదిత్య జయభేరి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని సాయి ఆదిత్యస్కూల్ డైరెక్టర్ మోదేపల్లి రవీంద్రబాబు తెలిపారు. స్థానిక రింగ్‌రోడ్డులోని స్కూల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన గురువారం అభినందించారు. సజ్జన, లోకేంద్రసాయి 583, ప్రవల్లికరేణుశ్రీ, సాహిల్ షరీఫ్ 581 మార్కులు సాధించారన్నారు. 550 పైగా మార్కులు 52 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. విద్యార్థులను మోదేపల్లి రవీంద్రబాబు, సూరే రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ సుజాత, సీతామహాలక్ష్మి, ఏవో కృష్ణారావు తదితరులు అభినందించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక ఆరోగ్యం

● జీఎంసీలో క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యం సమకూరుతుందని జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి తెలిపారు. గుంటూరు వైద్య కళాశాలలో విద్యార్థులకు వార్షిక క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. విద్యార్థులు, వైద్య బోధన, బోధనేతర సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌ను జీజీహెచ్ విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాజ్యోతితో ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి

నేడు విద్యుత్‌భవన్‌లో వినియోగదారుల అదాలత్

గుంటూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): గుంటూరు టౌన్-1 డివిజన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సంగడిగుంట విద్యుత్ భవన్‌లో శుక్రవారం ఉదయం వినియోగదారుల అదాలత్ నిర్వహించనున్నట్లు టౌన్-1 ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజక వర్గం, గుంటూరు రూరల్, పెదకాకాని మండల పరిధిలోని వినియోగదారులకు ఈ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సీజీఆర్ఎఫ్ (కన్జూమర్ గ్రివెన్స్ రెడ్రస్సల్ ఫోరం) చైర్మన్ విక్టర్ ఇమ్మానుయేల్, సాంకేతిక సభ్యుడు శ్రీనివాసరావు, ఆర్థిక సభ్యుడు ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, స్వతంత్ర సభ్యుడు సునీత ఆధ్వర్యంలో వినియోగదారుల అదాలత్ జరుగుతుందన్నారు.

పది ఫలితాల్లో భారతపేట మున్సిపల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య) ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫలితాల్లో స్థానిక భారతపేట మున్సిపల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని హెచ్‌ఎం సుజాత గురువారం తెలిపారు. వీ రోషన్ 578, కేఎస్‌వీ దుర్గసాయి 568, యూ సాయిసురేష్ 563, పీ మయూరి 561, డీ కీర్తి 556, బీ హర్షిత 549, ఎం ఆనందలహరి 547, వీ మాధురి 546, ఆర్ శ్రీకృష్ణ సాయి 546, కే భవిక షారోన్ 533, సూర్య సత్యతేజ 514, బీ హర్షవర్ధన్ 503 మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను ఎంఈవో కుద్దూస్ తదితరులు అభినందించారు.

అంధకారంలో దారి చూపే జ్ఞానమే పుస్తకం

గుంటూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): అంధకారంలో దారిచూపే జ్ఞానమే పుస్తకమని అవగాహన సంస్థ యోగాచార్యుడు అచ్యుత ఇందుశేఖర్ తెలిపారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా పుస్తకం-ప్రియనేస్తం గురువారం జరిగింది. కార్యక్రమంలో కళ్యాణం చంద్రశేఖర్, సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సత్యన్నారాయణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కార్యాలయం వద్దే మచ్చరు వేయాలి

● కార్మికుల ధర్నాలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): డివిజన్ కార్యాలయం వద్ద కార్మికుల మచ్చరు వేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎంసీ కార్యాలయం వద్ద గురువారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికులు ఆప్కాస్ కార్మికుల ఉద్యోగ విరమణ 62 ఏళ్ల వరకు కొనసాగించాలని లేకుంటే వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ పీఆర్సీ ఇంక్రిమెంట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు బకాయి ఉన్న సబ్బులు, చెప్పులు, టవల్స్ నూనెలు వెంటనే ఇవ్వాలన్నారు. అనంతరం ఏసీ ఓబులేష్‌కి వినతిపత్రం అందజేశారు.



జీఎంసీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు

పంచాయతీరాజ్ అధికారాలు గొప్పవి

గుంటూరు సిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ వ్యవస్థకున్న అధికారాలు చాలా గొప్పవని వాటిని తీర్మానం చేశాక తొలగించే అధికారం ఎవరికి ఉండదని జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్‌పాల్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జడ్పీ సమావేశ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమావేశానికి జడ్పీ ఉద్యోగిని తోట ఉషారాణి అధ్యక్షత వహించారు. పంచాయతీరాజ్ చట్టం స్వయంప్రతిపత్తి కలిగి ఉందన్నారు. పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కూచిపూడి మోహన్‌రావు, ఏవో రత్నబాబు, ఓఎస్‌డీ శివన్నారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా బల్వంతరాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ ఉద్యోగులు పాల్గొన్నారు.



జడ్పీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

సీతారామయ్య హైస్కూల్లో వేసవి శిక్షణ తరగతులు

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వేసవిలో వినోద, విజ్ఞాన కార్యక్రమాలతో పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో శిక్షణా తరగతులు ప్రారంభించినట్లు పాఠశాల సెక్రటరి పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. స్కేటింగ్, ఏఐ.కోడింగ్, రోబోటిక్స్, చెస్, నృత్యం, సంగీతం, యోగ, వారంతంలో మంటలేని వంట, పప్పెట్ షో, మన ప్రాచీన క్రీడల ప్రారంభోత్సవం గురువారం జరిగింది. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ళ కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ, ప్రైమరి ప్రిన్సిపాల్ కర్లపూడి పార్వతిదేవి, సమన్వయకర్తలు దోసకాయల దుర్గా శ్యామ్, తిరువీధుల శ్రీదేవితో పాటు జిల్లెళ్ళమూడి వెంకట్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11213 99854 11225 | 99854 01877 99854 04047 99854 01614

18 నెలల్లో అందుబాటులోకి జీజీహెచ్‌లో సర్వీస్ బ్లాక్

● తులసీ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్‌చంద్ర



ఒప్పందం కుదుర్చుకున్న నరసింహన్, యోగేష్ చంద్ర

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రిలో రూ.10కోట్లతో తలపెట్టిన సర్వీస్ బ్లాక్‌ను 18 నెలల్లో పూర్తి చేస్తామని తులసీ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్‌చంద్ర తెలిపారు. జీజీహెచ్‌లో నిర్మిస్తున్న సర్వీస్‌బ్లాక్ పనులను చేపట్టేందుకు తులసీ సీడ్స్ సంస్థ అధినేత, గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి సంఘం సభ్యుడు తులసీ రామచంద్రప్రభు రూ.10 కోట్ల విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, తులసీ సీడ్స్ సంస్థ ఎండీ యోగేష్‌చంద్రల మధ్య ఒప్పందం జరిగింది. సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వాస్పత్రిలో సర్వీస్ బ్లాక్ నిర్మాణం చేపట్టేందుకు తమ సంస్థ ముందుకు వచ్చినట్లు యోగేష్‌చంద్ర తెలిపారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.



బంగారు, డైమండ్ అభరణాలను ప్రదర్శిస్తున్న హెడ్ నదీర్ తదితరులు

మలబార్ గోల్డ్‌లో అక్షయ తృతీయ ఆఫర్లు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురం, మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూంలో అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా ఆఫర్లు ప్రకటించారు. బంగారు ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు, ప్రీసియస్ స్టోన్స్, అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీలపై ఫ్లాట్ 25% తగ్గింపు, వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు అందిస్తున్నట్లు స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్ తెలిపారు. ఆభరణాల మొత్తం విలువలో కనీసం 10% చెల్లించి తమ ఆభరణాలను బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ద్విచక్ర వాహనం చోరీపై కేసు నమోదు

గుంటూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం చోరీపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. తుళ్ళూరు మండలం పెదపరిమి గ్రామానికి చెందిన కారుమంచి అమరతేజ ఆరండల్‌పేట 4వ లైనులో మార్చి 31న ఆఫీసు ముందుపెట్టిన తన మోటార్‌సైకిల్ కనిపించలేదనే ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్తపై కోడలు.. తల్లిదండ్రుల దాడి

కాకుమానువారితోటకి చెందిన కాపా రమణమ్మపై కోడలు, ఆమె తల్లిదండ్రులు దాడికి పాల్పడ్డారు. తన కోడలు నీహారిక ఆస్తి విషయంలో కొంత కాలంగా తనపై గొడవపడుతోందని రమణమ్మ పేర్కొంది. ఈ నెల 12న నీహారిక ఆమె తల్లిదండ్రులు కలిసి రమణమ్మను చేతులు, కాళ్ళతో కొట్టి చంపుతామని బెదిరించినట్లు ఇచ్చిన ఫిర్యాదుమేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళిత బీసీ బహుజన ప్రజాసంఘాల కొవ్వొత్తుల ర్యాలీ

కాశ్మీర్ ఉగ్రదాడులను ఖండిస్తూ లాడ్జి సెంటర్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం దళిత బహుజన ప్రజాసంఘాలు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్పీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విప్పర్ల ముత్తయ్య, భీమ్‌సేన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, బహుజన మహాసభ కేంద్ర కార్యదర్శి జి.ఆర్.భగత్‌సింగ్, జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు, రాజకీయ జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మంచాల జోసెఫ్, ఆర్పీఐ నాయకులు కే లక్ష్మీనారాయణ, జి.అబ్రహం, నాయి బ్రాహ్మణ జేఏసీ గుంటూరు అర్బన్ కమిటీ కార్యదర్శి టి.హరినాథ్‌బాబు పాల్గొన్నారు

అరండల్‌పేటలో వ్యక్తి అదృశ్యం



గుంటూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): స్థానిక అరండల్ పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అరండల్‌పేట 3/6కి చెందిన శిఖరం దీపక్‌కుమార్(52) అదృశ్యమయ్యాడు. ఈనెల 11న ఉదయం 11గంటలకు ఇంటినుంచి వెళ్లిన ఆయన తిరిగిరాలేదు. దీంతో కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డొంకరోడ్డులో వివాహిత అదృశ్యం



స్థానిక డొంకరోడ్డుకు చెందిన షేక్ సుబాన్‌బి(30) అదృశ్యమైంది. ఈనెల 22న తన కూతురుకు చెవిదిద్దులు కొనుక్కుని వస్తానని ఇంటినుంచి వెళ్ళింది. అప్పటినుంచి ఆమె తిరిగి రాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదుమేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయా కేసుల్లో ఆచూకీ తెలిసినవారు సీఐ 8688831332లో తెలపాలని పోలీసులు కోరారు.

బహిరంగ నోటీసు

నాక్లైంటు అయిన గుంటూరు జిల్లా తెనాలి పట్టణం, అయితానగర్ డోరునెం: 4-14-11/2 నివాసి గూడపాటి వీరయ్య గారి కుమారుడు నాగేశ్వరరావు నుండి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా ది: 25-08-1995 తేది గల స్పెషల్ ఆఫీసరు, అర్బన్ ల్యాండ్ సీలింగ్స్, గుంటూరు వారి ప్రొసీడింగ్స్ ప్రకారము నాక్లైంటు తండ్రి గారైన గూడపాటి వీరయ్య గారి అంగీకారముతో గుంటూరు, మారుతీనగర్ 2వ లైను, సీలిమ రెసిడెన్సీకి దక్షిణంగా ఉన్న షెడ్యూలు దాఖలా ఆస్తి మరియు మరికొంత ఆస్తి కలిపి నాక్లైంటుకు దఖలు పరచియున్నారు. అందులో కొంత ఆస్తిని నాక్లైంటు గతంలోనే ఇతరులకు అమ్మివేసి యున్నారు. మిగిలిన షెడ్యూలు ఆస్తిని నాక్లైంటు తన సర్వసంపూర్ణ, స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నాడు. నాక్లైంటు తండ్రి గారైన గూడపాటి వీరయ్య గారు జీవించియున్న కాలములో ఒక వీలునామా వ్రాయించి తన ఆస్తితో పాటు షెడ్యూలు దాఖలా నాక్లైంటు ఆస్తికూడా కలిపి తన మరణానంతరం తన ప్రథమ కుమార్తె ధూళిపాళ్ళ రత్నకుమారికి చెందులాగున వ్రాయించినారని నాక్లైంటుకు తెలియవచ్చినది. షెడ్యూలు దాఖలా ఆస్తిపై గూడపాటి వీరయ్య గారికి ఎటువంటి హక్కులు లేవు. కావున సదరు వీలునామా నాక్లైంటును ఏవిధముగానూ బైండు చేయజాలదనియు, నాక్లైంటుకు షెడ్యూలు దాఖలా ఆస్తిపై సర్వ హక్కులు కలవనియు ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు పట్టణం, కొరిటెపాడు, మారుతీనగర్ 2వ లైను, సీలిమ రెసిడెన్సీకి దక్షిణంగా ఉన్న గ్రా డి.నెం 301/ఎ1/బిలో చ.గ. 1281.95లు స్థలము, ఇందులోని రేకు షెడ్డుకు **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం:** గాదె సుబ్బయ్య గారి ఆస్తి, **పడమర:** 18 అడుగుల వెడల్పు గల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు, **ఉత్తరం:** గూడపాటి వీరయ్య గారి స్థలం. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ.1281-95లు నివేశన స్థలము మరియు అందలి రేకుల షెడ్డు.

నన్నపనేని మాధవరావు, న్యాయవాది, తెనాలి.
సెల్.నెం: 9493244873.

అప్పుడు అంతంతమాత్రం.. ఇప్పుడు అత్యంత వేగం

సివిల్స్‌కు నరసరావుపేట యువతి అంబటి యామిని ఎంపిక

తండ్రి ప్రేరణ..తల్లి కష్టం



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణానికి చెందిన, దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి అంబటి యామిని సివిల్స్‌కి ఎంపికైంది. సివిల్స్ చేస్తే దేశానికి సేవలు అందించవచ్చని ప్రేరేపించిన తండ్రి సాంబశివారెడ్డి అనారోగ్యంతో గతించారు. టైలరింగ్‌తో తల్లి వెంకటరమణి కష్టపడి అంబటి యామినిని చదివించింది. ఐదవ తరగతి వరకు పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న సెయింట్‌ఆన్స్ చదివిన యామిని.. ఆరు నుంచి 10వ తరగతి వరకు మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో చదివింది. ఇంటర్మీడియెట్ హెచ్‌ఈజీ(హిస్టరీ, ఎకానామిక్స్, జాగ్రఫీ) గ్రూపు హైదరాబాద్ మెహదీపట్నంలో ఉన్న విజయవర్ధిని జూనియర్ కాలేజ్‌లో పూర్తి చేసింది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని మేరిండా హౌస్ నుంచి జాగ్రాఫీలో హానర్స్ పూర్తి చేశారు. రెండవ ప్రయత్నంలో సివిల్స్‌లో 591 ర్యాంక్ సాధించి ఐఆర్ఎస్‌కు అంబటి యామిని ఎంపికైంది. దీంతో ఆమె ఇంటిలో సంతోషాలు వెల్లివిరిశాయి. పలువురు స్నేహితులు, బంధువులు యామినిని అభినందించారు.

ఐఏఎస్‌కు ఎంపిక కావడమే అసలు లక్ష్యం

అంబటి యామిని మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో శిక్షణ పొంది, ముగ్గురు స్నేహితులు గ్రూపుగా ఏర్పడి ఐఏఎస్‌కు సిద్ధం అయ్యాయమని తెలిపింది. ఐఆర్ఎస్‌కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. రెండవ ప్రయత్నంలో ఎంపిక అయ్యాయనని, ఐఏఎస్‌కు ఎంపిక కావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో క్రిటికల్ కేర్ యూనిట్



తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనం

తెనాలిరూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే రెండో అతి పెద్ద వైద్యశాలగా పేరుపొందిన తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి సత్వరం వైద్యం అందించేలా క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ భవనానికి శంకుస్థాపన చేయగా నిర్మాణ పనులు ఈ నెలాఖరుకు పూర్తిచేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం పనులకు అవసరమైన బిల్లులను మంజూరు చేసింది. కానీ, వైసీపీ ప్రభుత్వం వాటిని సకాలంలో మంజూరు చేయకపోవడంతో పనులు అంతంతమాత్రంగా సాగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి బిల్లులను సకాలంలో విడుదల చేసింది. పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలవాలన్న ఉద్దేశంతో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నత్తనడకన సాగుతున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టి.. పనులు వేగవంతం చేయించింది. వైసీపీ హయాంలో గ్రావెల్ మాఫియా రాజ్యమేలిన నేపథ్యంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు మాత్రం అవసరమైన మట్టిని సమకూర్చలేకపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం.. గత ప్రభుత్వ తప్పిదాలను పునరావృతం కాకుండా గ్రావెల్ తవ్వకాలను పూర్తిగా నిలుపుదల చేసింది. దీంతో మట్టికి బదులు ఇసుకతో లెవలింగ్ చేసి పనులు మరింత నాణ్యతా ప్రమాణాలతో ముందుకు సాగిస్తోంది. 2027 నాటికి క్రిటికల్ కేర్ యూనిట్ సేవలందించేందుకు లక్ష్యంగా పెట్టుకుంది.

వైద్య సేవలు ఇలా..

తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు పరిసర ప్రాంతాల ప్రజలేకాక వేమూరు, అమృతలూరు, కొల్లూరు, రేపల్లె, చుండూరు, కొల్లిపర, దుగ్గిరాల, చేబ్రోలు పలు మండలాల ప్రజలు వైద్య కోసం వస్తుంటారు. అయితే ఇక్కడ క్రిటికల్ కండిషన్‌లో ఉన్న రోగులకు తక్షణ వైద్యం అందించే అవకాశంలేదు. రోగికి ఆక్సిజన్ తక్కువ స్థాయికి పడిపోతే గుంటూరు సమగ్ర వైద్యశాలకు రిఫర్ చేస్తుంటారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, రోగులకు అన్ని రకాల వైద్య సేవలందించాలన్న ఉద్దేశంతో ఇక్కడ 100 పకలతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను నిర్మించేలా కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేసింది. గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా నాలుగు ఫ్లోర్లతో దీనిని నిర్మించేందుకు రూ.45 కోట్లు వెచ్చించింది. ఈ నిధుల నుంచి రూ.22 కోట్లు భవన నిర్మాణానికి కేటాయించగా.. మిగిలిన నిధులను ఆపరేషన్ థియేటర్, క్యాజువాలిటీల్లో వస్తువుల కొనుగోలు, వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు వినియోగించనున్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఐసీయూ) విభాగానికి 20 పడకలతో చిన్న పిల్లలకు అవసరమైన నాలుగు సపరేట్ బెడ్‌లతో ఏర్పాటు చేయనున్నారు. హైడిపెనిషిన్ యూనిట్(హెచ్‌డీయూ) 20 పడకలు, ఐసోలేషన్ వార్డు 30 పడకలు, ఐసోలేషన్ గదులు 12, డయాలసిస్ బెడ్‌లు 4, బాలింతలకు (ఎంసీహెచ్) 4 బెడ్‌లు అత్యవసర విభాగం 10 బెడ్లుగా ఏర్పాటు చేయనున్నారు. ఇవి కాకుండా మూడవ అంతస్తులో రెండు ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేస్తారు. ఈ యూనిట్ అందుబాటులోకి వస్తే క్రిటికల్ కండిషన్‌లో వచ్చే రోగులను జీజీహెచ్‌కు రిఫర్ చేసే అవకాశం తగ్గడంతో పాటు.. తక్షణ వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టవచ్చు.

- ● మూడు అంతస్తుల్లో సేవలందించేలా భవన నిర్మాణం
- ● రూ.45 కోట్లలో రూ.22 కోట్లతో భవనం, మౌలిక వసతుల కల్పన
- ● ఈ ఏడాది ప్రారంభం లక్ష్యం.. బిల్లుల జాప్యంతో నత్తనడకన పనులు
- ● కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.. 2027నాటికి సేవలు



పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు



ఉప ముఖ్యమంత్రిని ఆకర్షించిన..

జిందాల్ ప్లాంట్ నమూన

గుంటూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిందాల్ సంస్థ నిర్వహిస్తున్న వేస్టు టూ ఎనర్జీ ప్లాంట్ నమూన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ని విశేషంగా ఆకట్టుకుంది.. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా ఎగ్జిబిషన్ స్టాల్‌ని ఏర్పాటు చేశారు. అందులో జిందాల్ సంస్థ తన ప్లాంట్ నమూనాని ప్రదర్శనకు ఉంచింది. డిప్యూటీ సీఎంతో పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు, గుంటూరు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఈ ప్రదర్శనని తిలకించారు. ఈ సందర్భంగా జిందాల్ సంస్థ ప్రతినిధి చెత్త నుంచి విద్యుత్‌ని ఎలా ఉత్పత్తి చేసేది డిప్యూటీ సీఎంకు వివరించారు. దాదాపుగా మూడు కార్పొరేషన్లు, ఐదు మునిసిపాలిటీలు, చుట్టుపక్కల గ్రామాల్లో నిత్యం ఉత్పత్తి అవుతున్న చెత్తని ఇక్కడికి తీసుకొచ్చి విద్యుత్ ఉత్పాదన చేయడం జరుగుతోందని నివేదించారు. 1,200 టన్నుల చెత్త నుంచి గంటకు 15 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. అధునాతన యూరప్ సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నామని, ప్రతక్ష్యంగా 200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. విద్యుత్ గ్రిడ్‌కు ఈ ప్లాంట్‌ని అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇంకెన్ని ప్రాంతాల్లో ఇలాంటి ప్లాంట్లు ఉన్నాయని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వాకబు చేశారు.

రాజధాని సభకు 1.20 లక్షల మంది



- ● మే 2న రాజధాని అమరావతి పునర్నిర్మాణ సభ
- ● కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల నుంచి జనం రాక
- ● ప్రధాని మోదీ రోడ్డు షోకు హాజరుకానున్న 30 వేల మంది
- ● సభ ప్రాంగణంలోని గ్యాలరీలకు తరలిరానున్న మరో 90 వేల మంది
- ● 2,400 బస్సుల్లో ఏడు రూట్లలో సభ వద్దకు చేరనున్న ప్రజలు

విజయవాడ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి 1.20 లక్షల మంది రానున్నట్లు సమాచారం. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల నుంచి వీరు తరలివస్తున్నట్లు తెలిసింది. గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి 30 వేల మంది చొప్పున, కృష్ణా, బాపట్ల, ఏలూరు జిల్లాల నుంచి 10 వేల మంది చొప్పున వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధాన సభా ప్రాంగణం 28 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ప్రధాన వేదికలు పోను గ్యాలరీలను 25 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. సభలో సీటింగ్ 50 వేల వరకు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే వారు, వెళ్లే వారు ఉంటారు కాబట్టి మొత్తంగా 1.20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. వీరిలో 30 వేల మంది ప్రధాని రోడ్డు షోకు వెళ్తారని సమాచారం. మే 2న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

2,400 బస్సులు ఏర్పాటు

రాజధాని సభకు వచ్చే వారికి ప్రభుత్వం 2,400 బస్సులను ఏర్పాటు చేయనుంది. గుంటూరు నుంచి 600, ఎన్టీఆర్ జిల్లా నుంచి 600, పల్నాడు జిల్లా నుంచి 600, కృష్ణాజిల్లా నుంచి 200, బాపట్ల జిల్లా నుంచి 200, ఏలూరు జిల్లా నుంచి 200 బస్సుల్లో ప్రజలు సభా ప్రాంగణానికి తరలిరానున్నారు.

ఆరు రూట్లలో సభ వద్దకు

గుంటూరు జిల్లా నుంచి 30 వేల మంది రూట్ నంబర్-4లో 200 బస్సుల ద్వారా మంగళగిరి, డాన్ బాస్కో, ఎర్రబాలెం, ఈ 8, ఈ 9 రోడ్ల మీదుగా పార్కింగ్-1 ప్లేస్‌కు చేరుకుంటారు. రూట్ నంబర్-5లో 200 బస్సుల ద్వారా ఎన్‌హెచ్-16, పశ్చిమ బైపాస్, నిడమర్రు, కురగల్లు, ఎన్-9 రోడ్డు మీదుగా పార్కింగ్-1 ప్లేస్‌కు తరలివస్తారు. రూట్ నంబర్-6లో మరో 200 బస్సుల్లో తాడికొండ, పెదపరిమి, తుళ్లూరు, ఈ 6 రోడ్డు మీదుగా పార్కింగ్-1 ప్లేస్‌కు వస్తారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి 30 వేల మంది రూట్ నంబర్ - 1 ద్వారా 600 బస్సుల్లో గొల్లపూడి, వెస్ట్ బైపాస్, వెంకటపాలెం సర్వీసు రోడ్డు, మందడం, ఎన్- 7 రోడ్డు, ఈ 8 జంక్షన్, ఈ 8, ఎన్ 8 రోడ్ల మీదుగా పార్కింగ్-6 ప్లేస్‌కు తరలివస్తారు. పల్నాడు జిల్లా నుంచి 30 వేల మంది రూట్ నంబర్-6 ద్వారా 400 బస్సులలో తాడికొండ, పెదపరిమి, తుళ్లూరు, ఈ 6 రోడ్డు మీదుగా పార్కింగ్-1 ప్లేస్‌కు వస్తారు. మరో 200 బస్సుల్లో రూట్ నెంబర్-7 ద్వారా అమరావతి, బోరుపాలెం, రాయపూడి, హైకోర్టు రోడ్డు మీదుగా ఈ 6, ఎన్ - 10 రోడ్డు మీదుగా పార్కింగ్ - 1 ప్లేస్‌కు తరలివస్తారు. కృష్ణా జిల్లా నుంచి వచ్చే 10 వేల మంది రూట్ నంబర్-3, 4 ద్వారా 200 బస్సుల్లో కనకదుర్గా వారధి, ఓటీజీ, స్క్రూ బ్రిడ్జి, నులకపేట, డాన్ బాస్కో, యర్రబాలెం, ఈ 8, ఎన్ 9 జంక్షన్ల మీదుగా పార్కింగ్ - 7 ప్లేస్‌కు వెళ్తారు. బాపట్ల జిల్లా నుంచి వచ్చే 10 వేల మంది రూట్ నంబర్ - 5 ద్వారా ఎన్‌హెచ్ - 16, వె స్ట్ బైపాస్, నిడమర్రు, కురగల్లు, ఎన్-9 రోడ్డు జంక్షన్ మీదుగా పార్కింగ్ - 1 ప్లేస్‌కు వస్తారు. ఏలూరు జిల్లా నుంచి వచ్చే 10 వేల మంది రూట్ నంబర్ - 1 ద్వారా 200 బస్సుల్లో గొల్లపూడి, వెస్ట్ బైపాస్, వెంకటపాలెం, సర్వీసు రోడ్డు, మందడం, ఎన్-7 రోడ్డు, ఈ - 8 రోడ్డు మీదుగా పార్కింగ్ - 6 ప్లేస్‌కు వెళ్తారు.

గ్యాలరీలకు జనం ఇలా..

ఆరు రూట్లలో పార్కింగ్ ప్లేసులకు చేరుకున్న వారంతా కూడా తమకు నిర్దేశించిన విధంగా కొందరు రోడ్డు షోలో పాల్గొనడానికి, మరికొందరు గ్యాలరీలలో కూర్చోవడానికి వెళ్తారు. గుంటూరు జిల్లా నుంచి వచ్చే 30 వేల మంది పూర్తిగా గ్యాలరీలలోనే కూర్చుంటారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి వచ్చే 30 వేల మందిలో 5 వేల మంది రోడ్డుషో, 25 వేల మంది గ్యాలరీలకు వెళ్తారు. పల్నాడు జిల్లా నుంచి వచ్చే 30 వేల మంది కూడా గ్యాలరీలలోనే కూర్చుంటారు. కృష్ణా, బాపట్ల జిల్లాల నుంచి వచ్చే 20 వేల మంది కేవలం రోడ్డు షోకు మాత్రమే వెళ్తారు. ఏలూరు జిల్లా నుంచి వచ్చే 10 వేల మందిలో 5 వేల మంది రోడ్డు షోకు, మరో ఐదు వేల మంది గ్యాలరీలలోకి వెళ్తారని సమాచారం.

పీఎం రోడ్డు షోకు 30 వేల మంది

ప్రధాని నరేంద్ర మోదీ దిగే హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు 15 నిమిషాల పాటు జరిగే రోడ్డు షోకు మొత్తం 30 వేల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి 5 వేలు, కృష్ణాజిల్లా నుంచి 10 వేలు, బాపట్ల జిల్లా నుంచి 10 వేలు, ఏలూరు జిల్లా నుంచి 5 వేల మంది తరలివస్తారని ఆయా జిల్లాల యంత్రాంగాలు అంచనా వేస్తున్నాయి.

ప్రకాశం బ్యారేజీ మీదుగా వీఐపీ రూట్

సభా ప్రాంగణానికి వెళ్లేందుకు వీఐపీ రూట్‌ను ఏర్పాటు చేశారు. ఈ వీఐపీ రూట్ విజయవాడలో ప్రకాశం బ్యారేజీ, కరకట్ట, వెంకటపాలెం, సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా ఈ - 3, ఎన్ 9 జంక్షన్ నుంచి ఎడమవైపుగా ఈ-6, ఎన్ 9 జంక్షన్‌ను టచ్ చేస్తూ సచివాలయం పక్క నుంచి నేరుగా పీ-9 పార్కింగ్ ప్లేస్‌కు వాహనాలు వెళ్తాయి. ఒకవేళ అవాంతరాలు ఏమైనా ఏర్పడితే వీఐపీ ఆల్టర్‌నేటివ్ రూట్‌ను కూడా నిర్ణయించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఉండవల్లి జంక్షన్, ఉండవల్లి రోడ్డు మీదుగా వెంకటపాలెం వెళ్లేలా ప్లాన్ చేశారు.

టుబాకో బోర్డు చట్టంలో సవరణలు

గజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర వాణిజ్య శాఖ

గుంటూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పొగాకు బోర్డు చట్టం నిబంధనలు- 1976లో కేంద్ర వాణిజ్య శాఖ కొన్ని సవరణలు తీసుకొచ్చింది. ఈ మేరకు అధికారిక గజిట్ నోటిఫికేషన్‌ని విడుదల చేసింది. ఈ నిబంధనలను టుబాకో బోర్డు(సవరణ) రూల్స్ 2025గా నిర్ణయించింది. కాగా టుబాకో బోర్డు రూల్స్ 1976లో రూల్ 33, సబ్ రూల్స్(5), (6), (7)కు సవరణలను చేసింది. (5) సెక్షన్ 10 కింద మంజూరు చేసిన ప్రతి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఫారం-2లో ఉండాలి. అలాంటి సర్టిఫికేట్‌లో పేర్కొన్న మూడు సంవత్సరాల బ్లాక్ పీరియడ్‌కు సర్టిఫికేట్ చెల్లుబాటు అవుతుంది. (6) రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పునరుద్ధరణ మూడేళ్ల బ్లాక్ పీరియడ్ కోసం ఆమోదించబడుతుంది. (7) రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రతి సర్టిఫికేట్/రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కేవలం మంజూరు చేయబడిన బ్లాక్ వ్యవధికి మాత్రమే చెల్లుబాటు అవుతుంది. (8) సబ్ రూల్(4) కింద నిర్దేశించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కింద కవర్ చేసిన ప్రాంతం కోసం చెల్లించాల్సిన ఫీజు, రిజిస్ట్రేషన్/రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం నియమం 33ఏ సబ్ రూల్(2) కింద ఏర్పాటైన కమిటీ ద్వారా నిర్దేశించబడిన ప్రమాణాల ప్రకారం ఉండాలి. పేర్కొన్న నియమాల్లో నిబంధన 34ఎన్‌లో ఉప నిబంధనలు (2), (3) కోసం బ్యారన్ నిర్వహణ నిమిత్తం పొందిన లైసెన్సు మూడేళ్ల ప్రతి బ్లాక్ కాలానికి పునరుద్ధరించబడాలి. అలా పునరుద్ధరించకపోతే అది మంజూరు చేసిన మూడేళ్ల బ్లాక్ వ్యవధి ముగిసే సమయానికి చెల్లుబాటులో ఉండదు. అలాంటి పునరుద్ధరణ కోసం దరఖాస్తుని తాజాగా అప్లికేషన్ కోసం చేసిన విధంగానే ప్రాసెస్ చేస్తారు. లైసెన్సు /బ్యారన్ నిర్వహణ నిమిత్తం లైసెన్సు పునరుద్ధరణ కోసం ప్రతి దరఖాస్తు ఫాం 25లో ఉండాలి. అందులో పేర్కొన్న వివరాలను కలిగి ఉండాలి. ప్రతి బ్యారన్‌కు సంవత్సరానికి రూ. 10 రుసుము కూడా చెల్లించాలి. గతంలో లైసెన్సు ఏడాదికి పరిమితం అయ్యేది. ఇప్పుడు దానిని బ్లాక్ పీరియడ్ వరకు అమలులో ఉండేలా సవరించారు. ఫాం 25, ఐటెం నంబరు 9కి సంబంధించి దరఖాస్తుదారుడు రిజిష్టర్డ్ వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారుడు అయిన పక్షంలో రిజిస్ట్రేషన్ నంబరు, తేదీ, బ్లాక్ పీరియడ్‌ని పేర్కొనాల్సి ఉంటుంది. పొగాకు బోర్డు చట్టంలో చేసిన సవరణలు గజిట్ ప్రచురించిన రోజు నుంచే అమలులోకి వస్తాయని కేంద్ర వాణిజ్య శాఖ పేర్కొంది.

జీతాలు పెరిగినాయీ

- ● ఆలయాల్లో నాయీ బ్రాహ్మణులకు జీతాల పెంపు
- ● ఏకంగా రూ.25 వేలు చేసిన ప్రభుత్వం
- ● ఉమ్మడి జిల్లాలో 7 ఆలయాల్లో 45 మందికి వర్తింపు
- ● ఆనందం వ్యక్తం చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి జీతాలను పెంచుతూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ స్పెషల్ సెక్రటరీ జి.జయలక్ష్మి జీవో ఎంఎస్ నంబర్ 130 జారీ చేసింది. దీంతో పలు ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులు ఆనందం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 7 ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు ఇప్పటి వరకు ప్రభుత్వం నెలకు రూ.20 వేలు జీతం చెల్లిస్తుండగా.. ఇక నుండి రూ.25 వేలు ఇవ్వనున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం, అమరావతి అమరలింగేశ్వర స్వామి దేవస్థానం, పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం, తెనాలిలోని పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం, అడిగొప్పులోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కంఠమరాజు కొండూరులోని మహంకాళి అమ్మవారి దేవస్థానంలో పనిచేస్తున్న 45 మంది నాయీ బ్రాహ్మణులందరికీ పెరిగిన జీతాలు వర్తించనున్నాయి. ప్రతి ఆలయంలో ఐదు నుంచి ఏడుగురు నాయి బ్రాహ్మణులు విధులు నిర్వహిస్తున్నారు. గతంలో వీరికి తలనీలాలు సమర్పించే భక్తులు తీసుకున్న టోకెన్‌లలో సగం డబ్బులు వచ్చేవి. ఆ తర్వాత పూర్తి డబ్బులను వారికి అప్పజెప్పారు. జీతాలు చాలడం లేదని నాయీ బ్రాహ్మణులు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రాలు అందజేశారు. దీంతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తల నీలాల టోకెన్లతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క నాయీ బ్రాహ్మణుడికి నెలకు రూ.25 వేలు చెల్లించే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయా ఆలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో నేను పనిచేస్తున్నాను. రూ.25 వేల జీతం చెల్లించడం ఆనందంగా ఉంది. గతంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు ఆ ఇబ్బందులు అధిగమిస్తాం.

- మున్నంగి శివ నాగేశ్వరరావు

ప్రత్యేక ధన్యవాదాలు



పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో పనిచేస్తున్నాను. ప్రభుత్వం జీతాలు పెంచడం ద్వారా మా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ దిశగా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు.

- ఎం.పిచ్చయ్య

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281

పశ్చిమ డెల్టాకు 1216 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): కృష్ణాపశ్చిమడెల్టా పరిసరాల్లో తాగునీటి అవసరాల కోసం చెరువులు, బావులు నింపుకునేందుకు గానూ, విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 1216 క్యూసెక్కుల నీటిని గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.8 అడుగుల నీటిమట్టం ఉండగా రేపల్లెకాల్వకు 170 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 71 క్యూసెక్కుల నీరు, పశ్చిమకాల్వకు 42 క్యూసెక్కులనీరు, నిజాంపట్నంకాల్వకు 65 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 554 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, ఏప్రిల్ 24: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 1227 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.10,900, గరిష్ఠధర రూ.12,250, మోడల్‌ధర రూ.11,725 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.11,900, గరిష్ఠధర రూ.12,250, మోడల్‌ధర రూ.11,725 పలికాయి.

మద్యం మత్తులో దాడి..

● ఒకరికి తీవ్ర గాయాలు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్రపాడు గ్రామంలో ఒక కార్యక్రమం సందర్భంగా మద్యం మత్తులో గ్రామానికి చెందిన రాధాకృష్ణ పల్లా గోపీ పై గొడ్డలితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి పల్లా గోపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

26నుంచి వేసవి శిక్షణ తరగతులు

పెదనందిపాడు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో విద్యార్థులకు ఈనెల 26నుంచి వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు దొప్పలపూడి రమేష్‌బాబు గురువారం తెలిపారు. స్పోకెన్ ఇంగ్లిష్, సైన్స్ ప్రయోగాలు, మ్యూజిక్, ఆటలు, పాటలు, వ్యాసరచనలు వంటి వాటిపై శిక్షణనిస్తారని తెలిపారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు, మానసిన ఉల్లాసాన్ని, కులమతాలకు అతీతంగా స్నేహభావంగా మెలిగేందుకు, దురలవాట్లకు దూరంగా ఉండేందుకు ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడాయని రమేష్‌బాబు పేర్కొన్నారు.

మలినేని డేటాసైన్స్ విభాగాధిపతి హరికృష్ణకు డాక్టరేట్



వట్టిచెరుకూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి ఎన్ హరికృష్ణకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈనెల 11వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో గైడ్ రామినేని శివరామ్‌ప్రసాదు ఆధ్వర్యంలో థీసీజ్ సమర్పించగా యూనివర్శిటీ వీసీ కే గంగాధర్, ఇతర ప్యానల్ సభ్యులు పాల్గొని హరికృష్ణకు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు ప్రిన్సి పాల్ జే అప్పారావు, డీన్ రమేష్ బాబులు, ఇతర విభాధిపతులు ఆయనను అభినందించారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేస్తున్న కమాండెంట్ నగేష్ బాబు

మంగళగిరిసిటీ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీఎస్పీ ఆరో పటాలం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బెటాలియన్ కమాండెంట్ కే నగేష్‌బాబు గురువారం ప్రారంభించారు. యేలెం వెంకటేశ్వర్లు సహకారంతో తొలిరోజు వాహనదారులు, బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు హనుమంతు, రవి, వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

142వ రోజుకు చేరుకున్న దీక్షలు

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, చట్టప్రకారం రావాల్సిన బకాయిలు కోరుతూ ఏసీసీ సిమెంటు కార్మికులు చేస్తున్న రిలే దీక్షలు గురువారంతో 142వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను యూనియన్ నేత కే స్టీవెన్, ఆశీర్వాదం, ఆదినారాయణ ప్రారంభించారు. యెహోషువ, సుబ్బారావు, గురవయ్య, హగ్గయ్య కూర్చున్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT & amp; SESSIONS JUDGE CUM FAMILY COURT, RANGA REDDY DIST AT KUKATPALLY
FCOP.No. 380 of 2023
Between :
Sirish Kumar Tallapak .... Petitioner
AND
Divya Mounika Tallapak ...... Defendant
To,
Divya Mounika Tallapak, D/o Kureti Aruna,Door No 3/199, Substation Road, Kunchana pally,Tadepally Mandalam, Guntur, Andhra Pradesh, - 522501
Please take notice that the above FCOP vide FCOP. No. 380 of 2023 isfiled by the petitioner against you for divorcee and the said FCOP is posted on 08.05.2025 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above FCOP before the above said court on 08.05.2025 at 10.30 AM failing which the FCOP will be decided on merits in your absence.
// by order of the Hon'ble court//
Sd/-
SRILATHA VEMURI, Advocate
Kukatpally, Hydeabad – 500072
Ph : 7093444477

పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



తాడేపల్లిలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తున్న క్రీడాకారులు

మంగళగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ వంటి దేశాలు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదుల చేతిలో అమరులైన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి, మధుసూదనరావు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారధి, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, ప్రేమ్ కుమార్, పాతర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● సీపీఐ, సీపీఎం, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పాతబస్టాండు వద్ద గల జామియా మసీదు నుంచి అంబేడ్కర్ సెంటరు వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఉగ్రదాడిలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నేతలు పిల్లలమర్రి నాగేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, సీపీఎం నేతలు వీసం జవహర్‌లాల్, జేవీ రాఘవులు, పీ.బాలకృష్ణ, ప్రజా సంఘాల నేతలు కే.రామారావు, పీ.తిమోతి తదితరులు పాల్గొన్నారు.

బీసీ నేతల సంతాపం

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర వాదుల దాడిలో మృతి చెందిన 28 మంది పర్యాటకులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు నివాళి అర్పించారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం బీసీ నాయకులు పర్యాటకుల మృతికి సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ టెర్రరిస్టుల ఘాతుకానికి బలైన మృతులందరినీ ప్రభుత్వం అమరవీరులుగా పరిగణించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కుమ్మర క్రాంతికుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, పారేపల్లి మహేష్, కోలా అశోక్, కొల్లూరి హనుమంతరావు, జంజనం వర ప్రసాద్, సవిత తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో క్రీడాకారుల నిరసన

తాడేపల్లి టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలంలోని ఉండవల్లి దేవుడి మాన్యం గ్రౌండ్‌లో జరుగుతున్న ఉండవల్లి క్రికెట్ లీగ్ పోటీలు వద్ద క్రీడాకారులు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉగ్ర చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దాడుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సభ్యులు దేవర జయరాం, జూపల్లి నవీన్, బొజ్జగాని నాగార్జున, అరుణ్, గాడి అంజి పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు మండలంలో..

గుంటూరు(వట్టిచెరుకూరు), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు మండలం ముట్లూరులో ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరశన దీక్ష చేపట్టి దాడిలో అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరరావు, జనసేన జిల్లా నాయకులు డేగల లక్ష్మీనారాయణ, చింత రేణుక రాజు, నాగినేని సునీల్ కుమార్, మండల నాయ కులు గంగిశెట్టి వెంకటేశ్వరరావు, అల్లం దశరథ రామయ్య, ఎనిమల రాంబాబు, పాల్గొన్నారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



పెదనందిపాడు ఎంపీడీవో కార్యాలయంలో కేక్‌కట్‌చేస్తున్న ఎంపీడీవో లక్ష్మీదేవి, తహసీల్దార్ శంకర్‌బాబు

పెదనందిపాడు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కేక్‌కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, మౌలికవసతులు కల్పన వంటి అంశాలపై పురోగతి సాధించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్‌బాబు, డీటీ షేక్ కరిముల్లా, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

● మండల పరిధిలోని వరగానిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని కొందరు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగయ్య, సర్పంచ్ బొడ్డు మేరిమ్మ, టీడీపీ నాయకులు పోపూరి వెంకటప్పయ్య, చెన్నుపాటి శివనాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు చెన్నుపాటి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

● వట్టిచెరుకూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు జాతీయ సమగ్రతకు నిలువుటద్దంలా నిలుస్తాయని మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ ఆకాంక్షించారని, ఎంపీడీవో రమేష్‌బాబు, సూపరింటెండెంట్ హేమంత్‌లు మండలపరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● కాకుమాను, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా దేశాభివృద్ధిని సాధించవచ్చని జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్‌బేగం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవిబాబు, ఏపీవో సింగారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యంగ్‌టెక్ అంకుర సంస్థల ఏర్పాటుపై వర్క్‌షాప్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ప్రో ఛాన్స్‌లర్ జగన్నాథరావు

తాడేపల్లి (వడ్డేశ్వరం), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కేఎల్ స్టార్టప్ ఫౌండేషన్ డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సహకారంతో ది యంగ్‌టెక్ అంకుర సంస్థల ఏర్పాటుపై గురువారం కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏసీఐసీ కేఎల్ స్టార్టర్స్ ఫౌండేషన్స్ సీఈవో రమణకాంత్ వల్లభనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరంలో సాంకేతికతో నడిచే ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి వర్క్‌షాప్ ఉపయోగపడుతుందన్నారు. వాస్తవ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ప్రయోగాత్మక అభ్యాసాల ప్రత్యేకతతో ఈ వర్క్‌షాప్ యువ సాంకేతిక నిపుణులతో వ్యవస్థాపక ఆకాంక్షలకు వేదిక అన్నారు. కేఎల్ కాలేజి ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇన్నోవేషన్ ఒక ఎంపిక కాదు, అవసరమని దేశాల భవిష్యత్తును రక్షిస్తుందన్నారు. ఎన్‌పీ రోడాక్స్ సీఈవో భరతకుమార్ మాదల అంకుర సంస్థల ఏర్పాటుపై విద్యార్థుల సందేహాలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో కేఎల్‌టీఎఫ్ సీఈవో బాబు, హరికృష్ణ లంక, ప్రోఛాన్స్‌లర్ కేఎస్ జగన్నాధరావు, వీసీ సారదివర్మ, ప్రోవీసీలు ప్రసాద్, రాజశేఖర్, వెంకట్రామ్, రిజిస్ట్రార్ సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి కేఆర్ఎస్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతిరాజు దంతులూరి, మాదల భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య బాలికలకు అభినందన



కూచిపూడి బాల నృత్య కళాకారిణులను సత్కరించిన చిల్లపల్లి శ్రీనివాసరావు

మంగళగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కూచిపూడి కళావైభవం వేడుకల్లో మంగళగిరికి చెందిన పలువురు బాలికలు అద్భుత ప్రదర్శన చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. వీరంతా మంగళగిరిలోని శ్రీ నటరాజ నృత్యాలయం అధినేత్రి నాట్యాచారిణి బట్టు తిరుమల కల్యాణి వద్ద శిక్షణ పొందుతున్నారు. రికార్డు సాధించిన విద్యార్థులను ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు గురువారం ఘనంగా సత్కరించారు. చిన్నారులు భవిష్యత్తులో మరిన్ని కళా ప్రదర్శనలతో మంగళగిరి ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

పోలేరమ్మ తిరునాళ్ల ఆదాయం రూ.22.46 లక్షలు

కాకుమాను, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొండపాటూరులో కొలువై ఉన్న స్వయంభు శ్రీపోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా రూ.22,46,256 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో బీ సురేష్‌బాబు గురువారం తెలిపారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బాపట్ల దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీల ద్వారా రూ.12,76,130, వేలం ద్వారా రూ.3,90,000, టికెట్‌ల ద్వారా రూ.2,40,500 చందాల ద్వారా రూ.39,626, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.3,00,000 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్తినేని అనీల్‌కుమార్, ఆలయ పూజారి రామచంద్రరావు, పొన్నం శ్రీనివాసరావు, దానయ్య, ప్రవీణ్‌కుమార్, తోట ఫణీంద్ర, భాస్కరరావు, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్ఎస్ ఐ బీవీ అప్పారావు, సీజీజీబీ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల పార్లమెంట్‌పై అవగాహన



మందడంలో బాలల పార్లమెంట్‌పై అవగాహన కల్పిస్తున్న గుడ్ షెపర్డ్ సంస్థసభ్యుడు పోతురాజు

తుళ్లూరు(మందడం), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మందడంలో బాలల పార్లమెంట్‌పై చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బాలల పార్లమెంట్ ద్వారా పిల్లలకు సమాజంపై అవగాహన కలుగుతుందని సభ్యులు పేర్కొన్నారు. బాలలు రేపటి తరానికి పౌరులని వారికి అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలని అన్నారు. బాలల హక్కులు కాపాడటం అందరి బాధ్యత అని తెలిపారు. బాలల పార్లమెంట్‌తో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు వస్తాయని పేర్కొన్నారు. ఇంటి నుంచి తప్పిపోయిన, లైంగిక వేధింపులు అనుభవిస్తున్న బాలలను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అత్తోట పోతురాజు, కె.అనూష, ఎన్ నాగమణి, చైల్డ్ లైన్ సభ్యులు కోటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్, పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకమ్మ తిరునాళ్ల ప్రారంభం



వట్టిచెరుకూరులో మారెమ్మని ఊరేగింపుగా తరలిస్తున్న భక్తులు

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు గ్రామ ప్రజల ఇలవేల్పు అద్దంకమ్మ తిరునాళ్ల గురువారం ఉదయం గ్రామ సెంటర్లోని మారెమ్మ కొలుపులతో ప్రారంభమైంది. గ్రామ సెంటర్లో ఏర్పాటు చేసిన మారెమ్మ తల్లిని ప్రతిష్ఠించిన గ్రామస్థులు కుటుంబసభ్యులతో కలసి కనక తప్పెట్లతో ఊరేగింపుగా సద్ది నైవేద్యాలతో తరలి వచ్చి అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం మారెమ్మ ప్రతిమను ఊరేగింపుగా గ్రామానికి తూర్పు వైపున పొలిమేరలో ప్రతిష్ఠించారు. అనంతరం స్థానిక పోలేరమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మంత్రి లోకేశ్ పంపిన పెళ్లికానుక అందజేత



వధూవరులకు పెళ్లి కానుక అందజేస్తున్న టీడీపీ నాయకులు

మంగళగిరి సిటీ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బేతపూడి గ్రామానికి చెందిన జూటు వెంకటేశ్వరరావు, రమణల కుమారుడు జూటు రామకోటేశ్వరరావు, లలితాదేవి వివాహం సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పంపిన పెళ్లి కానుకను స్థానిక టీడీపీ నేతలు గురువారం వధూవరులకు అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యర్రగుంట్ల భాగ్యారావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు కోసూరి గోవిందరావు, ప్రధాన కార్యదర్శి గైరుబోయిన భాస్కరరావు, మాజీ సర్పంచులు తాడిబోయిన వెంకటేశ్వరరావు, జూటు దుర్గారావు, రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేసవి విరామ బైబిల్ తరగతులు ప్రారంభం



వేసవి విరామ బైబిల్ తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు, నిర్వాహకులు

మంగళగిరి, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మంగళగిరి పార్కురోడ్డులోని ఇమ్మానుయేలు చర్చిలో వేసవి విరామ బైబిల్ పాఠశాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ బొంతపురి రవిప్రకాష్ మాట్లాడుతూ విరామ బైబిల్ తరగతుల్లో చిన్నారులకు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, పప్పెట్ షో, మ్యాజిక్ షో వంటి అంశాలను బోధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ ఎం జాన్‌వెస్లీ, కట్టెపోగు బసవరావు, కాలింత అచల రాణి, ఎం దీవెన, శాంసన్, మేరీ ఫ్లోరెన్స్, అలివ్ రిచర్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

దాసరి లిషకు జడ్పీటీసీ అభినందనలు

ఫిరంగిపురం, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురనకు చెందిన దాసరి లిష స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో చదివి 587 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. దీంతో జడ్పీటీసీ కత్తిరేణమ్మ లిషను అభినందించి మిఠాయిలు తినిపించారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాడికొండ, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి ఆర్థిక రుణాలు ఇవ్వడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో కే సమతావాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఎస్సీ సామాజికి వర్గానికి చెందిన వారై ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. వయస్సు 21 నుంచి 50 సంవత్సరాలు లోపు ఉండాలని తెలిపారు. స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి లబ్ధిదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, జనరిక్ ఫార్మసీ పథకాలకు డీ.ఫార్మసీ, బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ సర్టిఫికెట్లు ఉం డాలన్నారు. ఆధార్‌కార్డు, ఫోన్ నెంబరు, రేషన్ కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలని తెలిపారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో మే 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఏపిఎస్‌డీఆర్ఎఫ్ బృందానికి తృతీయ బహుమతి



బహుమతి అందుకుంటున్న ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందం


తాడేపల్లి (కుంచనపల్లి), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లోని 8వ బెటాలియన్ ఘజియాబాద్‌లో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించిన ఫైనల్ కాలెప్స్‌డ్ స్ట్రక్చర్ సెర్చ్ అండ్ రెస్క్యూ (సీఎస్ఎస్ఆర్) పోటీల్లో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఏపీఎస్‌డీఆర్ఎఫ్) బృందం జాతీయ స్థాయిలో ప్రతిభ ప్రదర్శించి తృతీయ బహుమతి సాధించిందని ఏపీఎస్‌డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 8 టీములు దేశవ్యాప్తంగా పాల్గొన్నాయి. పైన తెలిపిన పోటీల కోసం 10వ బెటాలియన్ కొండపావులూరి వారి సహకారంతో ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందం అతితక్కువ సమయంలో శిక్షణ పొంది రీజినల్ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి అర్హత సాధించి తృతీయ బహుమతి పొందిందన్నారు. తరచుగా సీఎస్ఎస్ఆర్ ఆపరేషన్స్ చేసే రాష్ట్రాలైన హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి వాటికి దీటైన పోటీనిచ్చి ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందం తృతీయ స్థానం సాధించిందన్నారు. బృంద సభ్యులను డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, విభాగాధిపతి, ఐజీ డి.రాజకుమారి, పలువురు అధికారులు అభినందించారు.

పది ఫలితాల్లో విజేత, నాగార్జున విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పెదవడ్లపూడికి చెందిన విజేత, నాగార్జున హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు. విజేత హైస్కూల్ విద్యార్థిని హర్షిత 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించింది. ఎం.ధీరజ 591, బి.కార్తీక్ రెడ్డి 589, ఎన్.మహేష్ 587, ఎం.జెన్య 586, డి.యామిని 585, వై.శ్రీనిత్య 584, బి.తేజస్విని 583, ఎస్.సాత్విక్ సాయి 583 మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ శాఖమూరి ఉమామహేశ్వరరావు తెలిపారు. మొత్తం 141 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, వారిలో 66 మంది 500లకు పైగా మార్కులు సాధించారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శాఖమూరి ఇందిరాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు. నాగార్జున హైస్కూల్ విద్యార్థులు 98 మంది పరీక్షలకు హాజరు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ రాఘవయ్య తెలిపారు. డి.ప్రమోద్‌కుమార్ 587, వి.వరుణ్ సాయి 586, బి.రాజ్‌పాల్ 585 మార్కులు సాధించగా, 49 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని, 27 మంది 550 మార్కులకు పైగా సాధించారని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరఫున అభినందనలు తెలియజేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

కాకుమాను, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ గురువారం తెలిపారు. ఒకటో తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. వెనుకబడిన తరగతులకు సంబంధించిన వారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.





తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రదించండి 99854 11227 99854 02292

ద్విచక్రవాహనం చోరీ

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): షాపు ముందు నిలిపిఉంచిన ద్విచక్రవాహనం చోరీకి గురైన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరుకు చెందిన కావూరి అశోక్ సెల్‌ఫోన్ రిపేరు కోసం గంగానమ్మపేటలోని ఒక సెల్‌ఫోన్ షాపుకు ద్విచక్రవాహనంపై వచ్చాడు. ఫోన్ రిపేరు చేయించుకొని తన ఉరు వెళ్లేందుకు చూడగా నిలిపి ఉంచిన ద్విచక్రవాహనం కనపడలేదు. దీంతో తన ద్విచక్రవాహనాన్ని ఎవరో చోరీ చేసారని టూటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ ఐటీలో చేరేందుకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు గురువారం తెలిపారు. పదో తరగతిలో మార్కుల ఆధారంగా ఆరేళ్ల బీటెక్ కోర్సుకు నేరుగా ప్రవేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నూజివీడు, ఆర్‌కే వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళంలో ఉన్న ట్రిపుల్ ఐటీలలో ఈ నెల 27 నుంచి మే 20 తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. జనరల్ అభ్యర్థులు రూ.300, రిజర్వ్‌డు అభ్యర్థులు రూ.200, ఇతర రాష్ట్రాల అభ్యర్థులు రూ.1000 దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉందన్నారు. రిజర్వేషన్ విధానాలను అనుసరించి పదో తరగతిలో మెరిట్, అర్హత పరీక్షలో ప్రతి సబ్జెక్టులో పొందిన మార్కుల ఆధారంగా అడ్మిషన్‌లు ఉంటాయని ఎంపీడీవో తెలియజేశారు.

జూదరుల అరెస్టు

తెనాలి రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు గురవయ్య కాలనీ పంట పొలాల్లో గురువారం రాత్రి పేకాడుతున్న నలుగురు వ్యక్తులకు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, రూ.14,500నగదు సీజ్‌చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

మజ్జిగ పంపిణీ

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక బోస్‌రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో రోశయ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. గురువారం వనమా వెంకట రోశయ్య జన్మదినం సందర్భంగా మిత్రబృందం 300మంది పాదచారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాసరావు, బంగారయ్య, రోసయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ రోడ్డులో చలివేంద్రం ప్రారంభం

తెనాలి అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడిబోయిన గంగా మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతి వేసవిలో సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి దాతల సహకారంతో ప్రజలకు సేవ చేస్తున్నామన్నారు. గత 20 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి భీష్మ పాములు, కొలసాని రాజశేఖర్, హరిప్రసాద్, శ్రీను, యలమంద పాల్గొన్నారు.

బస్సు హాల్టు కోసం డీఎంకు విజ్ఞప్తి

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రెండు ప్రాంతాలలో బస్సు హాల్టు కోసం డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంలో గురువారం పలువురు కోరారు. షేక్ ఇబ్రహీం అనే ప్రయాణికుడు గుంటూరు నుంచి పొన్నూరు వచ్చే బస్సులు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద హాల్టు సౌకర్యం కల్పించాలని, కృష్ణారావు అనే ప్రయాణికుడు పొన్నూరు నుంచి గుంటూరు వెళ్లే బస్సులు పాత పోలీస్ స్టేషన్ ఎదురు ఖాళీ స్థలంలో రిక్వెస్టు స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించనున్నట్లు డీఎం అజితకుమారి తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వినుకొండ బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **కాంసాని పెద అంజయ్య** గారి భార్య **సుబ్బాలు** గారి ఆస్తిని తనఖా పెట్టుకొని **కాంసాని నాగేశ్వరరావు** గారు ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలయును. ఎట్టి అభ్యంతరములు, క్లయిములు రానిచో మా క్లయింట్ సదరు **కాంసాని నాగేశ్వరరావు** గారికి ఋణం మంజూరు చేయును. **షెడ్యూలు** : గుంటూరు డి. నర్సరావుపేట రి.డి. వినుకొండ సబ్ డి., వినుకొండ మండలము, తిమ్మాయపాలెం గ్రామ పంచాయతీలోని తిమ్మాయపాలెం గ్రామ డి.నెం. 825/2బి రు. య. 2-64ట్లు, గ్రామ డి.నెం. 824/11బి రు. య. 1-65ట్లు, గ్రామ డి.నెం. 824/10రు. య. 1-72ట్లు వెరసి య. 6-01ట్లలో య. 2-40ట్లలో నా హక్కు దాఖలా య. 1-25ట్లలో నాచే వేయబడిన ప్లాట్లలో ఈ రోజున మీకు విక్రయించిన ప్లాటు నెం. 1రు దాఖలా య. 0-06ట్ల 187 చ.లింకులు ఖాళీ స్థలమునకు హద్దులు **తూర్పు** : అ. 20-0లు వెడల్పు గల రోడ్డు. స్థలము కొలత అ. 49-0లు, **పడమర** : నా తాలూకు ప్లాటు నెం. 6రు స్థలము. స్థలము కొలత అ. 49-0లు, **ఉత్తరం** : ప్లాటు నెం.2రు స్థలము. స్థలము కొలత అ. 55-0లు, **దక్షిణం** : అ. 29-0లు వెడల్పు గల రోడ్డు. స్థలము కొలత అ. 55-0లు. ఈ హద్దుల మధ్య గల చ.గ. 299-44లు లేక 251-529 చ.మీ.లు ఖాళీ స్థలము. DOC NO : 1978/2009, S.R.O. వినుకొండ.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీక్రిష్ణ,
న్యాయవాదులు, 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు. సెల్ నెం.9030595227, 9848052914

పంట కాలువల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు



బ్రిడ్జి కింద పేరుకుపోయిన వ్యర్థాలు

- తూర్పు కాలువలో కుప్పలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు
- ఇతర గడ్డిజాతి మొక్కలతో కదలని నీరు
- కాలువలోనే మాంసం వ్యర్థాలు
- దుర్గంధంతో సమీపంలో నడవలేని దుస్థితి

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నీరు ప్రవహించాల్సిన కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఇతర గడ్డిజాతి మొక్కలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. స్థానిక మార్కెట్ సెంటర్‌లోని మహాత్మాగాంధీ కూరగాయల కాంప్లెక్స్ రోడ్డులోని తూర్పు కాలువ బ్రిడ్జి కింద రోజుల తరబడి ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, కోడిగుడ్ల అట్టలు, వాటర్ బాటిళ్లు, తుంగ వంటి వాటితో కుప్పలుగా పేరుకొని నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతున్నాయి. ఇదేకాలువ కొత్తవంతెన బ్రిడ్జి కింద కూడా ఇదే తరహాలో వ్యర్థాలు పేరుకుపోయి ప్రవాహానికి అడ్డుకట్టుగా మారాయి. ఆ కాలువ పక్కనే మునిసిపల్ కాంప్లెక్స్ చాపలు, కోడి, గొర్రె, మేక మాంసం విక్రయించే షాపులను నిర్వహిస్తుంటారు. ఆయా షాపుల నుంచి వచ్చే మాంసపు వ్యర్థాలను సైతం డస్ట్‌బిన్లలో వేసి పురపాలక సంఘానికి అందించాల్సి ఉండగా పలువురు సమీప కాలువల్లోనే వేయడంతో కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లుతూ సమీప ప్రజలు రాకపోకలు చేయలేని పరిస్థితులు నెలకొంది. అదేవిధంగా గతంలో అదే కాలువ వద్ద మూత్రవిసర్జన చేసుకునేందుకు వచ్చిన ఒక చిరువ్యాపారి కళ్లు తిరిగి కాలువలో పడి పేరుకుపోయిన వ్యర్థాలపై తేలియాడుతూ గడిపిన ఉదంతం కూడా జరిగింది. ఆ సమయంలో స్థానికులు గమనించి వ్యర్థాలలో చిక్కుకున్న చిరువ్యాపారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించి నీరు పారుదల అయ్యేలా చర్యలు చేపట్టగా వాటిని పర్యవేక్షించాల్సిన యంత్రాంగం మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో యథావిధిగా వ్యర్థాలు పేరుకుపోతున్నాయని విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా మాంసం విక్రయ షాపుల వద్ద సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో మాసం వ్యర్థాలు కాలువలో వేస్తున్నప్పటికి అధికారులు కాలువల నిర్వహణ, మాంసం వ్యర్థాలపై దృష్టిపెట్టి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.



గడ్డిజాతి మొక్కలు, నాచుతో నిండి ఉన్న కాలువ

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న వాసవి క్లబ్ సభ్యులు

తెనాలి రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్, తెనాలి పట్టణ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం వాసవికన్యకా పరమేశ్వరి ఆలయం నుంచి గాంధీచౌక్ వరకూ క్లబ్ సభ్యులు, పలువురు మహిళలు కలిసి శాంతియుతంగా కొవ్వొత్తులతో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో మాడా సుబ్బారావు, కె.కల్యాణి, ఎ.మురళిధరరావు, వై.నాగరాజారావు, ఎ.అచ్యుత సాంబశివరావు, కామేశ్వరరావు, సుమన్, రాంమోహనరావు, సురేష్, నారాయణ, లోకనాథం, రాఘవయ్య, లక్ష్మి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

● తెనాలి రూరల్: జమ్మూ కశ్మీర్‌లోని బైసరన్‌లో అన్యం పుణ్యం ఎరుగని టూరిస్ట్‌లపై జరిగిన ఉగ్రవాద దాడి దారుణమని దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని కార్యాలయ ఓఎస్‌డీ ఏసురత్నం అన్నారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు తెనాలి పార్టీ కార్యాలయంలో సంతాప దినాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం రెండో రోజు కార్యాలయంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పలువురు పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

● తెనాలి అర్బన్: జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రదర్శన చేశారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ర్యాలీలో పార్టీ నాయకులు పొన్నూరు శశిధరరావు, ద్వారక శ్రీను, కర్లపూడి బుల్లియ్య, సూర్యనారాయణ, స్టీవెన్‌బాబు, మాధవరావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

● ముఫ్తీ హైదర్ అలి

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లో పర్యాటకులను హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని మజిలిసూల్ ఉలమా జమాయే ఏ ఉలమా హింద్ తెనాలి అధ్యక్షుడు ముఫ్తీ హైదర్ అలీ అన్నారు. గురువారం స్థానిక శివాజీచౌక్‌లోని జామియా మసీద్ ప్రాంగణంలో మజిలిసూల్ ఉలమా జమయతే ఉలమా హింద్ తెనాలి సంఘ సభ్యులు ఈ నెల 21న జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్‌గావ్‌లో 27 మంది పర్యాటకులకు చంపటంపై నిరసన తెలిపారు. ఈ సందర్భగా జమాయతే ఉలమా హింద్ అధ్యక్షుడు ముఫ్తీ హైదర్ అలి మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు బాధాకరమన్నారు. ఏ మతం కూడా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదన్నారు. కొన్ని మీడియా సంస్థలు హిందూ, ముస్లింల మధ్య విభేదాలను సృష్టించడానికి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఇస్లాం శాంతిని బోధిస్తుందని ఉగ్రవాదులకు మతంతో సంబంధం ఉండదని మేమంతా దేశంతో కలసి నిలబడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం మరలా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జామాయే ఏ ఉలమా హింద్ అధికార ప్రతినిధి సయ్యద్ షబ్బీర్ అన్సారి, జమాయత్ ఉలమా అధ్యక్షుడు ముఫ్తీ అలాఉద్దీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట: జమ్మూకాశ్మీర్‌లో పర్యాటకులపై దాడిచేసి హతమార్చిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని బజరంగ్ దళ్ పట్టణాధ్యక్షుడు నిట్ట బాలు అన్నారు. గురువారం స్థానిక ప్రకాశం రోడ్డులోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బజరంగ్‌దళ్ పట్టణాధ్యక్షుడు బాలు మాట్లాడుతూ పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందూ పర్యాటకులపై ఉగ్రదాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను అణచివేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ పట్టణ సెక్రటరీ ఎం రామంజనేయులు, కొవ్వూరు శ్రీనివాసరావు, అనిల్ కుమార్, షణ్ముఖ్, కె మారుతిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంతోనే దేశాభివృద్ధి: ఎంపీడీవో

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా దేశాభివృద్ధిని సాధించవచ్చని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. చేబ్రోలులో గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయ పరిసరాలలో మొక్కలు నాటారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ పంచాయతీలు బలోపేతం అవుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుంకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి ప్రభుత్వసాయంతో రహదారుల నిర్మాణం, అమృత్ పథకాలతో ప్రజలకు అవసరమైన తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. స్వచ్ఛ, స్వర్ణాంధ్ర నినాదంతో గ్రామాలలో చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు.ప్రజలు కూడా గ్రామ పంచాయతీల అభ్యున్నతికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఉషారాణి, మండల తెలుగు యువత అధ్యక్షుడు మైలా వెంకట రామరాజు, పంచాయతీరాజ్ ఏఈ షేక్ ఫిరోజ్‌లాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ మిషన్ కో ఆర్డినేటర్ జీ ప్రసాద్, పీఎస్ శ్రీనివాసరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

● కొల్లిపర: గ్రామ పంచాయతీ వ్యవస్థ ఎంతో పటిష్ఠ మైందని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు అమలు చేయడమే జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ భార్గవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస మూర్తి, వెంకయ్య, మర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలను బలోపేతం చేద్దాం

తెనాలి రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి పంచాయతీని ఆర్థికంగా బలోపేతం చేసి ఆయా గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు, శానిటేషన్ వంటివి మెరుగుపరుస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని పంచాయతీరాజ్ డీఈ గుప్తా పిలుపునిచ్చారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెనాలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అత్తోట దీప్తి మాట్లాడుతూ గ్రామాల్లో రైతు కూలీలకు ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యాలయ ఏవో ఆచంట శ్రీనివాసరరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని పలు పంచాయతీల వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల సాకారానికి బీజేపీ కృషి: యడ్లపాటి

తెనాలి అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు బీజేపీ కృషి చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి చెప్పారు. అంబేద్కర్ జయంతి వారోత్సవాలలో భాగంగా రూరల్ మండలం తేలప్రోలులో శతాధిక వృద్ధురాలు వేజండ్ల విశ్రాంతమ్మను గురువారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్‌డీఏ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ సేవలను ఊరూరా ప్రచారం చేస్తున్నామన్నారు. మాజీ సర్పంచ్‌లు రోశయ్య, విజయ, క్రీస్తుమణిమ్మ, కొలకలూరి సర్పంచ్ ప్రీతిలను కూడా ఈ సంధ్భంగా సన్మానించారు. అసెంబ్లీ కన్వీనర్ కఠారి వాసుదేవ నాయుడు, కడియాల నందకిషోర్, వీరయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయురాలు పద్మకు డాక్టరేట్



డాక్టరేట్ పొందిన పద్మ

పెదకాకాని, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు వి.పద్మకు ఆచా ర్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు ప్రాచ్యబాషా విభాగాధిపతి ఆచార్య ఎన్‌వీ కృష్ణారావు పర్యవేక్షణలో సలీం కథాసాహిత్యానుశీల అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. 2005లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా చేరారు. యూజీసీ నెట్, ఏపీసెట్ వంటి అర్హత పరీక్షల్లో విజయం సాధించి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రాచ్య భాషా విభాగంలో పరిశోధన చేపట్టారు. రెండు అంతర్జాతీయ, ఐదు జాతీయ సదస్సుల్లో పాల్గొని ఆమె పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇప్పటి వరకు ఆమె రాసిన ఏడు పరిశోధన ప్రతాలు యూజీసీ కేర్ లిస్టెడ్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయని తెలిపారు. వి.పద్మ డాక్టరేట్ సాధించడంపై పాఠశాల హెచ్‌ఎం కె.నాగలక్ష్మి, సహోపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లతో కమిషనర్ రమేష్‌బాబు తదితరులు

నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు: కమిషనర్

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హానికలిగించే నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు తెలిపారు. గురువారం పట్టణంలోని పలు దుకాణాలలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని షరాఫ్ బజారు, స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న వ్యాపారుల నుంచి నిషేధించిన ప్లాస్టిక్ కవర్‌ల వాడకాన్ని గుర్తించి వారి వద్ద నుంచి 403 కేజీల ప్లాస్టిక్ కవర్‌లను సీజ్‌చేసి దుకాణ యజమానులకు ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆరోగ్య చట్టం అనుసరించి రూ.3500 జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టైర్ పేలి లారీ బోల్తా

తెనాలిరూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): టైర్ పేలడంతో 12టైర్ల లారీ అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న కాలువలో బోల్తాపడిన ఘటన గురువారం తెనాలి-మంగళగిరి ప్రధాన రహదారిపై నందివెలుగు జాషువానగర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో లారీ వెనుక, ముందు ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. అతడిని స్థానికులు 108 సాయంతో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటనా స్థలాన్ని రూరల్ పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి పునర్ వికాస సదస్సు

● ఉద్యమ కన్వీనర్ వల్లూరి శివప్రసాద్

తెనాలి అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కునారిల్లుతున్న గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు పునర్ వికాస్ సదస్సును విజయవంతం చేయాలని గ్రంథాలయ పునర్ వికాస్ ఉద్యమ కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ కోరారు. గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఈ నెల 27న విజయవాడ గవర్నర్‌పేట ఎంబీ విజ్ఞాన కేంద్రంలో జరగనున్న సదస్సు కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నో గ్రంథాలయాలు జీర్ణావస్థలో ఉన్నాయన్నారు. దీంతో గ్రంథాలయాల పట్ల పాఠకుల్లో ఆసక్తి తగ్గుతోందన్నారు. సమాజానికి విజ్ఞానం పంచే గ్రంథాలయాలను పట్టించుకోవాలని కోరారు. అరసం జాతీయ ప్రధాన కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గతంలో గ్రంథాలయానికి ఆసక్తిగా వెళ్లే వారని, ప్రస్తుతం దీనావస్థకు చేరడంతో వాటి వంక చూసే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సాహిత్యవేత్తలు, మేధావులు పాల్గొనే సదస్సును జయప్రదం చేయాలన్నారు. కొత్తపల్లి రవిబాబు ప్రసంగించారు. తెనాలి డివిజన్ కమిటీ ఉద్యమ వేదిక కన్వీనర్లుగా షేక్ అబ్దుల్ హకీంజాని, అయినాల మల్లేశ్వరరావు, గరికపాటి సుబ్బారావులను ఎంపిక చేశారు. సభ్యులుగా చెరుకుమల్లి సింగారావు, చందు సూర్య, కనపర్తి బెన్‌హర్, బెల్లంకొండ వెంకట్, అలపర్తి వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి, పరుచూరి వెంకటేశ్వరరావులను ఎంపిక చేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● ఎస్‌వీ యోగా కన్వీనర్ రమణయ్య

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎస్‌వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య అన్నారు. గురువారం స్థానిక గాంధీనగర్ విక్రమార్క వీధిలోని శ్రీవెంకటేశ్వర యోగ కేంద్ర కార్యాలయంలో 348వ ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య ఆధ్వర్యంలో యోగ గురువు కూనల బాపిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి సెలవులో విద్యార్థినీ, విద్యార్థులు యోగ శిక్షణ తరగతులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం సెల్ నెంబర్ 83284 13606ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆర్.భార్గవ్, కె.బాపిలాల్, సరోజ యోగి పాల్గొన్నారు.

సాహిత్యవేత్త దుర్గాప్రసాద్‌కు ఘన నివాళి

తెనాలి అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన సాహిత్యవేత్త నాగళ్ల దుర్గాప్రసాద్ అందించిన సేవలు నిరుపమానమని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు అన్నారు. దుర్గాప్రసాద్ జయంతిని పురస్కరించుకుని బుర్రిపాలెం రోడ్డులోని ఆయన విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రజ్వలిత స్థాపించి ఎన్నో సాహిత్య కార్యక్రమాలు నిర్వహించి కళాసేవ చేశారని చెప్పారు. కళాకారుల కోసం భవనాన్ని నిర్మించడమే కాకుండా నిరంతరం కళాసేవలో గడిపారని గుర్తుచేశారు. మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, రామలింగేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, రమేష్‌బాబు, రాజు, కృష్ణారావు, సుబ్రహ్మణ్యం, మధు, వెంకటేశ్వరరావు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డులో పేదలకు అన్నదానం చేశారు.

పేదలకు అన్నదానం

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక శివాజీచౌక్‌లో సత్య సాయిబాబా వారి 14వ దివ్య ఆరాధనోత్సవాలను గురువారం సత్య సాయి సేవా సమితి బృందావనం సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా సత్య సాయిబాబా వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలను సత్యసాయి సేవా సమితి బృందావనం సంఘ సభ్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పద్మ, గోపాలకృష్ణ, వి.సుబ్బారావు, చెంచులక్ష్మి, మురారి, శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి: కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ కులానికి చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు వ్యక్తిగత సబ్సిడీ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న గురువారం తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి వ్యక్తిగత సబ్సిడీ రుణాలు పొందేందుకు దగ్గరలోని మీసేవ సెంటర్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేసుకోవాలని కమిషనర్ శేషన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

చెరగని చిరునవ్వుతో, ఆత్మీయుడుగా అందరి మనస్సుల్లో నిలిచి, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్‌కు బంగారు బాటవేసి, న్యాయవాద వృత్తిలో ఎంతో మందికి న్యాయసేవలు అందించిన ఆదర్శనీయులు, సీనియర్ న్యాయవాది

శ్రీ భాగవతుల శివసుబ్రహ్మణ్యం (S.B. శివ) గారి ఆకస్మిక మరణం మాకు తీరని లోటు ... భౌతికంగా దూరమైననూ మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ... మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆభగవంతుని ప్రార్థిస్తూ...



శ్రీ భాగవతుల శివసుబ్రహ్మణ్యం గారు
S.B. శివ, సీనియర్ న్యాయవాది
గంగానమ్మపేట, తెనాలి
జననం : 29-4-1962 మరణం : 14-4-2025

భార్య : దుర్గా భవాని
కుమార్తె - అల్లుడు : భాగవతుల నవ్య - నిరంజన్ SB
కుమారులు - కోడళ్ళు : భాగవతుల వెంకట నిఖిల్ శాండిల్య - నాగరేవతి
(S.B నిఖిల్) అడ్వకేట్ అడ్వకేట్
భాగవతుల నితిన్ శాండిల్య - తోషిత
సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ (హైదరాబాద్)
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

సంస్మరణ సభ : ది. 26-4-2025న శనివారం, తెనాలి కొత్తపేట N.G.O. కళ్యాణ మండపంలో ఉదయం 11:00 గంటలకు జరుగును. సెల్ : 9010439368

